కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
సిద్ధమకరధ్వజ
శరీరములోని అశక్తతను అణగద్రొక్కి మెదడుకు, అవయవములకు ఉత్తేజాన్ని కలిగించును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్.
18/1, & 19, లోయర్ చిత్పూర్ రోడ్డు, కలకత్తా - 1.

Regd. No. M. 1118

సంపుటం 46 సంచిక 83

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 24-6-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

RESEARCH CHEMICAL LABORATORIES · MADRAS-4 · BANGALORE-3
ఐరిస్ సిరాలు, ఫౌంటెన్ పెన్నులకు కూడా చాలా మంచివి.
రివర్సీ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

కేరళ పరిస్థితిపై వివిధపక్షాల నాయకులతో నెహ్రూ చర్చలు

సంయుక్త ఆరబ్ రిపబ్లిక్‌లో భారతరాయబారి శ్రీ టి. కె. నెహ్రూ ఈ నెల 20 న మదరాసులో వ్యాపారస్థులూ, పారిశ్రామికుల సమావేశంలో ప్రసంగించారు.

అణుయుద్ధంవల్ల కలిగే ఉత్పాతం

అమెరికా శాస్త్రజ్ఞుని వివరణ: తటస్థదేశాలుకూడా తప్పించుకోలేవని హెచ్చరిక

వాషింగ్టన్, జూన్ 22: అణ్వస్త్రయుద్ధం అంటూ జరిగితే, అందులో చేరనిదేశాలప్రజలకు పెద్ద ముఖ్యమైన విషయంకాదని, ఆ యుద్ధంతాలూకు అన్నిరకాల పరిణామాలను ఆ దేశాలుకూడా అనుభవిస్తాయని అమెరికా రక్షణ శాఖ శాస్త్రవేత్త డా॥ ఫ్రాంక్ పెల్టన్ నేడు కాంగ్రెస్ తాలూకు ఒక సంఘంలో మాట్లాడుతూ విశదంచేశారు.

అటువంటి యుద్ధంవల్ల, యుద్ధంలో చేరని దేశాలలోని ప్రజలకు కూడా అణురజోపాతంవల్ల జరగవలసిన ప్రమాదం అంతా జరిగితీరుతుంది. అయితే కంటనే ఆ దేశాల ప్రజలు నాశనం కాకపోవు" అని డా॥ పెల్టన్ చెప్పారు.

అమెరికామీద అణ్వస్త్ర దండయాత్ర జరిగితే కలిగే గుప్పెడు పరిణామాలు ఎట్లా వుంటాయో, కాంగ్రెస్ తాలూకు ఈ సంఘం విచారిస్తోంది. ఇప్పుడు ఇది మొదటిరోజున విచారణ. ఇది నాలుగు రోజులపాటు సాగుతుంది. ఈ రోజు విచారణలో మాట్లాడుతూ డా॥ పెల్టన్ ఇంకా ఇలా అన్నారు: ఒక మేగాటన్ను (అంటే 10 లక్షల టన్నుల టి. ఎన్. టి. తో సమానం) బరువుగల బాంబును వదిలితే, అది పడినచోటుకు మూడు మైళ్ళ దూరం దాకా వున్న ఎంత గట్టి ఇళ్ళనైనా నాశనరేఖ నాశనం చేసివేస్తుంది. 10 మేగా టన్నుల బాంబును వేస్తే, ఏడుమైళ్ళు, ఈలోపల అంతా నిర్మూలధామం అయిపోతుంది.

ఒక అణ్వస్త్రాన్ని వదలడంవల్ల పుట్టే ఘోర్ప్రమరణంవల్ల 9 మైళ్ళ ఈలోపల వున్న తెరలు, పెంటకుప్పలు అంటుకుపోతాయి. ఇది ఒక మేగాటన్ను బాంబు వదిలినప్పుడు జరిగే సంగతి; 10 మేగా టన్నుల బాంబైతే, 20 మైళ్ళు, ఈలోపల అన్నీ అంటుకుపోతాయి.

10 మేగాటన్నుల బాంబును వదిలినప్పుడు, అది 240 అడుగులలోతుగాను, 900 అడుగుల పగుపుగాను భూమిని తవ్వివేస్తుంది. ఇందువల్ల ఏ భూమిగర్భపు గైలుమార్గానికైనా దెబ్బతగిలిందంటే, ఆ ప్రేలుడు ఎంత దూరమైనా పోతుంది.

ఒక మేగాటన్ను బాంబును పగిల్చినప్పుడు, అందువల్లకలిగే అణురజోపాతప్రసారంవల్ల మైలన్నరలోపల జనం దెబ్బతినేస్తారు. 10 మేగాటన్నులయితే, దాని మారణశక్తి ప్రసారం రెండు మైళ్లకు దాటిపోతుంది.

అణురజోపాతంవల్ల గాలివాటువున్నిచోటుకు మైళ్ల దూరంవరకు దీని ప్రమాదం ప్రసరిస్తుంది.

అణ్వస్త్రాన్ని పగిల్చినప్పుడు, అది భగిలిపోటుకి 10 మైళ్లదూరంలోవున్న మనిషి ఘోర్ప్రమాదం పాలుకాకుండా తప్పించుకోవచ్చు. అయితే ఆ తప్పించుకు పెంగుకు వుండే వ్యవధి ఒకనిముషమాత్రమే. ఈ నిముషంలోగా ఆ మనిషి తప్పించుకోలేకపోతే, నిముషకు 3000 కిలోమీటర్లచొప్పున అన్ని రకాలపాతవిషాలూలకు గురియై, దానికి బలి అయి 15 నిముషాలలో చనిపోతాడు.

యువ మనస్సులు కలుషంచేసే పిల్మలు

ప్రదర్శింపబడకుండా చేయటానికి ప్రయత్నం

బొంబాయి, జూన్ 20: జారత్వ చోరత్వాలపై మోజుపుట్టించి, యువకుల మనస్సులను కలుషితంచేసే ఫిల్ములు ప్రదర్శనాన్ని ప్రజలు ప్రతిఘటించేటట్లు చేయటానికి ఇక్కడ ఒక సంఘం ఏర్పాటు అయింది. దీనికి శ్రీమతి లీలా దేశాయ్ అధ్యక్షురాలుగా ఎన్నికైనారు. సంఘంలో మొత్తం సభ్యుల సంఖ్య 40.

ఈ సంఘాన్ని ఎన్నుకొనేందుకు జరిగిన సభలో శ్రీమతి మున్షీ ప్రసంగిస్తూ, ఇప్పుడు వస్తున్న ఫిల్ములు ప్రజలను రంజింపచేసి, వారి నడవడికనీ, శీలాన్నీ పెంపొందించటానికి బదులు చిన్నవాండ్లకు జారత్వచోరత్వాలపై మోజుపుట్టించి, తీరని అపకారం చేస్తున్నాయన్నారు.

డి. బి. ఆర్. మిల్లు గుమాస్తాల సమ్మె

రెండు నెలలనుంచి జీతాలు ఇవ్వనందున

హైదరాబాదు, జూన్ 23: డి. బి. ఆర్. జవుళిమిల్లుల తాలూకు 120 మంది గుమాస్తాలు గత శనివారంనుండి రెండు నెలలనుంచి జీతాలు యివ్వనందుకు అసమ్మతిగా సమ్మె చేస్తున్నారు.

కమ్యూనిస్టుప్రభుత్వాన్ని ప్రజలుసహించరని ప్రధానికి ప్రతిపక్షాల స్పష్టీకరణ

ఉద్యమం ఆగబోదని శంకర్ వెల్లడి

మంత్రివర్గ రాజీనామా ప్రసక్తి రాలేదని కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

తిరువనంతపురం, జూన్ 23: భారతప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, కేరళ పరిస్థితిగురించి నిన్న సాయంకాలము, ఈ ఉదయము వివిధపక్షాల నాయకులతో విడివిడిగా చర్చలు జరిపారు. ఈ ఉదయం విమోచనసమరసమితి నాయకుడు మన్నాత్ పద్మనాభన్, పి. ఎస్. పి. నాయకుడు పట్టం తానుపిళ్లైలతోనూ మాట్లాడారు. కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోవిందనాయర్ నాయకత్వాన ఒక రాయబారవర్గం ప్రధానమంత్రిని కలుసుకొన్నారు.

నిన్న సాయంకాలం కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాదు, తదితర మంత్రులతోనూ శ్రీ నెహ్రూ గంటకుపైగా చర్చించారు. కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ 7 గురు ప్రతినిధులను వెంటబెట్టుకొని వచ్చి, రాష్ట్రంలో పరిస్థితిని ప్రధానమంత్రికి వివరించారు.

సమాలోచనల అనంతరం ముఖ్యమంత్రిని విలేఖరులు కలుసుకొనగా వివరాలు ఏమీ చెప్పకుండా "రాష్ట్రం ఎదుర్కొంటున్న పరిస్థితి గురించి సమాలోచనలు మాత్రం జరిగాయని" అన్నారు.

కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్ర కాంగ్రెస్ అభిప్రాయాలను రాష్ట్రంలో జరిగిన సంఘటనలను శ్రీ నెహ్రూకు వివరించామని విలేఖరులతో చెప్పారు. ఉద్యమం విరమించమని శ్రీ నెహ్రూ సూచించారా అని అడిగగా 'లేదు' అని ఆయన జవాబు చెప్పాడు. మంత్రివాలు ప్రథమదశలో ఉన్నాయని రేపటికి (అంటే 23 తేదీ) గాని అసలు సంగతి బయటపడదు అని శ్రీ శంకర్ చెప్పారు.

ఈ ఉదయం 8-30 గంటలకు శ్రీ మన్నాత్ పద్మనాభన్ పట్టంతానుపిళ్ళై, ఆ తరువాత కమ్యూనిస్టు నాయకులు శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. ఈ అందరితోనూ ఆయన విడివిడిగా సంప్రదింపులు జరిపారు.

ఏమేమి మాట్లాడారు అని పత్రికల విలేఖరులు అడిగగా, వీరిలో ఎవరూ ఏ సంగతి చెప్పలేదు. నెహ్రూతో చర్చలు ముగిసిన వెంటనే కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్, ఆయన సహచరులు రాష్ట్ర కమ్యూనిస్టు సంఘాన్ని కలుసుకొని సంగతి సందర్భాలు వివరించారు. పారీ పనా వేశం నిన్నటినుంచి జరుగుతూనే ఉన్నది.

ఈ సాయంకాలం ప్రజా సోషలిస్టు పార్టీ కూడా సమావేశమవుతున్నది. శ్రీ పట్టంతాను పిళ్ళై తన నెహ్రూతో జరిపిన చర్చల సంగతి పార్టీకి వివరిస్తారు.

శ్రీ మన్నాత్ పద్మనాభన్ ప్రధాన మంత్రితో 75 నిముషాలసేపు మాట్లాడారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఇకనే ఏమాత్రం సహించలేరని, కేంద్ర ప్రభుత్వం ఏదో విరుగుడు కనిపెట్టాలని తను శ్రీ నెహ్రూకు స్పష్టంగా చెప్పినట్లు శ్రీ పద్మనాభన్ విలేఖరులకు తెలియజేశారు.

కేరళలో ప్రస్తుత ఉద్యమం దౌర్జన్య

(2 వ పేజీ చూడుడు)

రాష్ట్ర రాజధానుల్లో థియేటర్లు

న్యూఢిల్లీ, జూన్ 21: 1961 మేలో జరగనున్న టాగూర్ శతవార్షికోత్సవాల సందర్భంలో, రాష్ట్ర రాజధాని నగరాలు అన్నిటిలోను నాటకశాలలను నిర్మించవలసినదిగా కోరుతూ, కేంద్ర శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల శాఖ, ముఖ్యమంత్రులకు అందరికీ లేఖలు వ్రాసినట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టుప్రభుత్వరాజీనామా కోరే పార్టీలు ప్రజాసంస్థలు

థేబర్ వివరణ: అజయ్‌ఘోష్‌కు జవాబు

న్యూఢిల్లీ, జూన్ 22: కేరళ పరిస్థితిగూర్చి పత్రికలు పరిధైన వార్తలను ప్రకటించడంలేదనటం భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి చేసిన ఒక ప్రకటనను విమర్శిస్తూ శ్రీ థేబర్ నేడు ఒకప్రకటన చేశారు.

శ్రీ ఘోష్ మధురలో మాట్లాడుతూ కేరళలో పరిస్థితి మామూలుగా ఉన్నదని, పత్రికలుమాత్రం అందుకు విపరీతంగా వార్తలు ప్రకటిస్తున్నాయని అన్నట్లు పత్రికలలో పడింది. దాన్ని చూచిన అనంతరం, కేరళలో రెండు రోజులుండి తాను తెలుసుకు వచ్చిన పరిస్థితులను కొన్నింటిని శ్రీ థేబర్ నేడు ఈ ప్రకటనలో వివరించారు.

కేరళలో ఎన్ని ఎన్ని సంస్థలు, ఎన్ని ఎన్ని పార్టీలు, కమ్యూనిస్టు ప్రభుత్వం రాజీనామాను కోరుతున్నదీ ఆయన ఇందులో తెలియజేశారు. "ఈ విషయాలు వారు, కాంగ్రెస్ వారులు చెప్పినందువల్ల సామ్రాజ్యవాదం ఏజంట్లు, కేథలిక్కు బిషప్పుల ఏజంట్లు చెప్పినందువల్ల తెలిసినవి కావు. ఇద్దరు మహా పెద్దమనుష్యులు చెప్పడంవల్ల తెలిసాయి" అన్నారు. ఆ యిద్దరు పెద్దమనుష్యుల పేర్లు చెప్పలేదు.

శ్రీ థేబర్ ప్రకటన ఈ విధంగా వుంది: కేరళనుగురించి నేను కొన్ని ముఖ్యవిషయాలను ఇక్కడ పొందుపరుస్తున్నాను. అప్పుడు అందరికీ అక్కడివున్న మామూలు పరిస్థితుల స్వరూపం ఏమిటో తెలుస్తుంది.

ఈ క్రింది సంస్థలు, వ్యవస్థలు, వర్గాలు, శక్తులు, కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం రాజీనామాను కోరుతున్నాయి. రాజకీయం: కేరళ కాంగ్రెస్, ప్రజా సోషలిస్టుపార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, లోహియా సోషలిస్టుపార్టీ, ముస్లిలీగ్; ఇన్నిగాక వివిధ సంఘాలు అన్నీ ఇంకా పక్షంకూడా ఈ కమ్యూనిస్టులు రాజీనామా ఇవ్వాలంటున్నాయి.

కార్మికవర్గం: భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, యునైటెడ్ ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెస్, హిందూస్తాన్ మజ్దూర్ సభ; ఇంకా ఇతరమైన కమ్యూనిస్టేతర కార్మిక సంఘాలు, కేరళ ప్రభుత్వం పోవాలంటున్నాయి.

స్థానిక సంస్థలు: తెల్లిచ్చేరి, కాలికట్టు, పాలఘాటు, త్రిచూరు, ఎర్నాకులం, కొట్టాయం, క్విలాన్, నేయత్తింకారా, పురపాలక సంఘాలు కమ్యూనిస్టులు పోవాలని కోరుతూ తీర్మానించాయి.

పంచాయితీలు: కేరళలో 894 పంచాయితీలు వున్నాయి. ఇందులో చాలాభాగం ఈ ప్రభుత్వం రాజీనామాను వాంఛిస్తున్నాయి.

బార్ అసోసియేషన్‌లు: కేరళ అడ్వకేట్ల సంఘం, తెల్లిచ్చేరి, కాలికట్టు, పాలఘాటు, అలెప్పీ, మొదలైన పట్టణాలలోని బార్ అసోసియేషన్‌లు, కమ్యూనిస్టు ప్రభుత్వం రాజీనామాచేసి పోవాలంటూ తీర్మానాలు చేశాయి. త్రివేంద్రంలో 21 మంది లాయర్లు, క్విలాన్‌లో 61మంది లాయర్లు, ఈ ప్రభుత్వం పోవాలంటూ ప్రకటనలు చేశారు. ఇంకా ఎన్నో బార్ అసోసియేషన్లు, ఈ హర్తాల్ ను బలపరుస్తూ తీర్మానాలు చేశాయి.

పత్రికలు: కేరళలో 32 దినపత్రికలు వున్నాయి. ఇందులో 26 పత్రికలు ఈ ప్రభుత్వం పోవాలని వ్రాశాయి. మిగిలిన ఆరింటిలోను 4 కమ్యూనిస్టులవి.

"నాకు ఈ సంగతులు చెప్పినవారిలో ఒకరు పూర్వం తిరుగుబాటులో ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఒక 21 నెలలు ఆ పదవిలోవుండి పాలించారు. ఇంకో ఆయన ప్రభుత్వంలో పెద్ద ఉద్యోగి. ఇప్పుడు రిటైరు అయినాడు.

రాజకీయ బాధితులకు ఉద్యోగ సదుపాయాలు

ఆంధ్రప్రభుత్వ పథకం

హైదరాబాదు, జూన్ 23: సమాజవికాస కార్యక్రమానికి సంబంధించిన కొన్ని ఉద్యోగాలకు నియామకాల విషయంలో రాజకీయబాధితులకు కొన్ని సదుపాయాలు చేస్తున్నట్లు ప్రభుత్వం ఇవ్వాళ ప్రకటించింది.

ఈ సందర్భంలో 'రాజకీయ బాధితులు' అంటే ఎవరో ఈవిధంగా నిర్వచించబడింది. భారతి స్వాతంత్ర్యానికి భారత జాతీయ కాంగ్రెస్ జరిపిన, లేదా దాని అనుమతితో జరిగిన, లేదా హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ జరిపిన, లేక దాని అనుమతితో జరిగిన ఉద్యమాలలో పాల్గొన్నందువల్ల జైలుకుపోయిన వ్యక్తి రాజకీయ బాధితుడుగా పరిగణించబడుతాడు.

ఒక వ్యక్తి రాజకీయ బాధితుడు అయినది కాదనీ నిర్ణయించే హక్కు ప్రభుత్వానికి వుంటుంది.

పనుపాయాలు వుండే వుద్యోగాలు: సాంఘిక విద్యాధికారులు (పురుషులు). ముఖ్య సేవకులు, గ్రామసాయి కార్యకర్తలు, గ్రామసేవకులు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు (పరిశీలకులు).

ఈ ఉద్యోగాలకు ప్రస్తుతం నిర్మితమైన యోగ్యతలు కలవారిని నేరుగా నియమించవలసివుంటున్నది.

ఇక వీటికి జరిగే నియామకాల సందర్భంలో రాజకీయ బాధితులకు వయోపరిమితి 45 ఏండ్లవరకూ హెచ్చింపబడుతుంది. అంటే ఆ వయస్సువారికి కూడా ఈ వుద్యోగాలు ఇస్తారన్న మాట. అభ్యర్థులు ఇతరత్రా అర్హులయిన సందర్భాలలో అవసరాన్నిబట్టి విద్యార్థులను కూడా పక్షపాతిస్తారు. అంటే ఈ చదువు చదివివుండాలి అనే నియమాన్ని కూడా

(2 వ పేజీ చూడుడు)

కొత్త వేతన ప్రమాణాలు: ఎన్. జి. వోల అసంతృప్తి

తక్కువజీతాలవారికి లాభంలేదని సమష్టి కార్యాచరణసమితి విమర్శ

హైదరాబాదు, జూన్ 22: ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి ఇవ్వాళ వెల్లడించిన కొత్తజీతాల ప్రమాణాలపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమష్టి కార్యాచరణ సమితి సంపూర్ణమైన అతృప్తిని ప్రకటించారు.

ఈ సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ సమష్టి కార్యాచరణ సమితి ఇల్లా తెలియజేశారు: "వేతన నిర్ణయ సంఘం సిఫారసులలో అనేకం అవకతవకలు వున్నాయి. వానిలో కొన్నింటిని మాత్రం కొంతవరకు సర్దుబాటు చేయటానికి ప్రభుత్వం యత్నించింది. ఈ ప్రమాణాల సంస్కరణవలన ముఖ్యంగా తెలంగాణా ఉపాధ్యాయులకు ఎంతమాత్రం లాభించదు. బంట్రోతులకు కూడా అవసరంగా లభించింది ఏమీ లేక పోగా జిల్లా కేంద్రాలలో కొంతమంది ఉద్యోగులకు రు 6 నుండి రు 10 వరకు నష్టం వస్తుంది.

రాష్ట్రం అంతటా ఉద్యోగులకు ఇస్తున్న ఇంటి అద్దె అలవెన్సును, జంటనగరాల్లోని ఉద్యోగులకు లభిస్తున్న సిటీ అలవెన్సును తీసివేశారు. ఇప్పుడు లక్షిత జనాభాకు మించిన పట్టణాల్లోని ఉద్యోగులకు ఇచ్చే స్పెషల్ అలవెన్సు ప్రయోజనం రాష్ట్రం మొత్తం మీద ఆరు పట్టణాల్లోని వారికి మాత్రం లభిస్తుంది.

ఇంతవరకు ప్రభుత్వం ఇంటి అద్దె క్రింద రు 1.4 కోట్లు, సిటీ అలవెన్సు క్రింద రు 17 లక్షలు ఖర్చుఅయ్యేది. వీనిని రద్దు చేయటంవలన ఇప్పుడు ప్రభుత్వానికి రు 121 లక్షలు ఖర్చు కలివస్తుంది. ప్రభుత్వం వారు ఇవ్వవలసిన ప్రత్యేక అలవెన్సు క్రింద 20 లేక 25 లక్షల రూపాయలకు మించి ఖర్చు కాదు.

రెండున్నరకోట్ల రూపాయలు పరిమితి పెట్టుకొని అందులోనే ఇమడ్చాలని ప్రభుత్వం ఎన్నిలెక్కలు, గుణకారాలు వేసినా అదంతా ఒక గారడీ తప్ప మరేమీ కాదు. తక్కువ జీతాలవారికి ఏమీ లాభం జరుగదు. అసలు సమస్య పరిష్కారంకాదు."

సమష్టి కార్యాచరణ సంఘంలోని సభ్యసంఘాల కార్యనిర్వాహక మండలుల సమష్టి సమావేశం జూన్ 28 వ తేదీన వరంగల్లులో జరుగుతుందనీ అప్పుడు పరిస్థితిని పరిశీలించి భవిష్యత్ కార్యక్రమం నిర్ణయం జరుగగలదని మండలి ప్రకటించింది.

సమ్మెలో చేరనివారికి ఇచ్చిన ఇంక్రిమెంట్లు

ప్రధాని జాతీయనిధికి దానం

హైదరాబాదు, జూన్ 22: ఫిబ్రవరి 27 తేదీన కచేరీలకు హాజరైనందుకు ప్రభుత్వంవారు ఇవ్వదలచిన అడ్వాన్సు ఇంక్రిమెంటును ప్రధానమంత్రి జాతీయ సహాయనిధికి దానం చేయవలసిందిగా సభ్యులందరినీ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సెంట్రల్ యూనియన్ హైదరాబాదీ ఆదేశించినట్లు తెలుస్తున్నది.

ఒక తీర్మానంచేస్తూ క్విట్ వర్క్ డే నాడు కచేరీలకు హాజరైనవారికి ఇంక్రిమెంటు మంజూరుచేయటం కార్యనిర్వాహణలో సామాన్య సాధనకు మార్గంకాదని యన్. జి. ఓ. ల స్థాయి సంఘం అభిప్రాయపడ్డాగా.

"ఒకొక్కప్పుడు కార్యనిరతగల పద్ధతుల్లో లేడాలువున్నా ఉద్యోగులు, వారి సంస్థల లక్ష్యం ఒక్కటే. రాజ్యాంగం, రాజ్యాలకు ఉద్యోగుల విధేయతను శంకించటానికి వీలే లేదు. పౌరులుగా, ప్రభుత్వ నౌకరులుగా ఉద్యోగులందరూ విధేయులే. అందువలన ఇంక్రిమెంటు పుత్తిగ్వులను ఉపసంహరించవలసిందిగా స్థాయిసంఘం ప్రభుత్వాన్ని అర్థించివున్నారు. ఎంతయినా యన్. జి. ఓలు కార్యవర్గానికి కట్టుబడివుంటారో తెలుసుకోవటం కష్టమంటూ ప్రభుత్వ ప్రతినిధి చెప్పిన సంగతిని గమనించాం. కార్యవర్గ తీర్మానం సభ్యులందరి పక్షాన జరిగిందనే విషయాన్ని వారిస్థాయికి తీసుకొని రాదలచాం" అని తీర్మానంలో తెలియజేశారు.

ముఖ్యమంత్రి హర్షం

క్విట్ వర్క్ డే-ఫిబ్రవరి 27 తేదీన కచేరీలకు హాజరైనవారికి ప్రభుత్వం ఇవ్వవలసిన ఇంక్రిమెంటును ప్రధానమంత్రి జాతీయ సహాయనిధికి ఇవ్వాలని నిర్ణయించినందుకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నాన్ గజిటెడ్ ఉద్యోగుల కేంద్ర యూనియన్ హైదరాబాదు వారిని అభినందించారు.

త్రాగుబోతుల అరెస్టు

హైదరాబాదు, జూన్ 23: తెలంగాణ ఆడవాళ్లను వేధించినందుకుగాను పాపారెడ్డి, నరసింగరావు అనే వారిని నిన్న కొడవడిగూడా పోలీసులు అరెస్టు చేశారు.

చీకలగూడా పోలీసులు రామమూర్తి అనే వానిని అరెస్టుచేసి రెండు గాలనుల దొంగ సారాను వశం చేసుకున్నారు.

పారిశ్రామికులకు, వ్యవసాయదారుకు శుభవార్త!
చిన్న తరహా పంచదార పరిశ్రమలను
తక్కువ పెట్టుబడితో స్థాపించి, అధిక లాభములను పొందండి!!
C. I. పైపులు, బెండ్స్, క్రాసులు, సెంట్రిఫ్యూగల్ పంపులు, (12×10; 10×8; 8×6), రైసుమిల్లుకు కావలసిన పచ్చివియ్యం పాలిషింగ్ కోట్లు, షెల్లర్లు, సెపరేటర్లు మొదలగునవి కావలసిన సైజులలో తయారుచేసి సప్లయి చేయబడును.
వివరములకు:
చోడే అప్పారావు ఇంజనీరింగ్ వర్క్స్
పోస్టుబాక్సు నెం. 8. ... కాకినాడ.
SWASTIK

పైన్యాన్ని తగ్గించడానికి పాక్ అధ్యక్షుడి నిరాకరణ

భారతదేశంవల్ల భయం ఒకసాకు: అమెరికా విమర్శకులకు అయూబ్ జవాబు

కరాచీ, జూన్ 22: భారతదేశంవల్ల గల భయంమూలంగానే తాము అవసరమైనదానికంటే ఎక్కువ సైన్యాన్ని అట్టే పెట్టుకోవలసివస్తున్నదని పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ ఆయూబ్ ఖాన్ ఇవ్వాళ ఒక ప్రకటన చేశారు.

పాకిస్తాన్ సైనికబలం గురించి ఇటీవల అమెరికాలో వచ్చిన విమర్శలను పురస్కరించుకొని నేడిచ్చిన ఈ ప్రకటనలో తాము ఎక్కువ సైన్యాన్ని ఏర్పరుచుకోవటాన్ని ఈవిధంగా సమర్థించుకొన్నారు: ఇందువల్ల కూడా చాలా ఖర్చు అవుతున్నమాట నిజమే. కాని మేము ఏమి చేయగలం? పరిస్థితులనుబట్టి అది తప్పనిసరి అవుతోంది. భారతదేశంతో మా తగాదాయిదాలను గౌరవప్రదమైన మార్గాలపై పరిష్కరించుకోవటానికి ఎన్నో ప్రయత్నాలుచేశాము. కాని ఆ దిశాంశం కలిసిరాలేదు.

భారతదేశానికి మాకున్నదానికంటే మూడు రెట్లు ఎక్కువ సైన్యం వుంది. అందులో మూడోవంతు తంతులు ఈ రెండు దేశాల పరిహద్దుల్లో తీవ్రంగా వేసివుంది. పది నిముషాల వ్యవధిలో మా దేశంమీదికి పెద్దపెట్టున విరుచుకుపడటానికి వీలైన స్థితిలో ఆ సైన్యం వుంది.

పరిహద్దు ప్రాంతాలలో నివసించే పాకిస్తానీలకు ఈ సంగతి తెలుసు. మాకూ కావలసినంత బలగంవున్నట్లు కనబడకపోతే ఆ ప్రాంతాలవారు లోతిట్టు ప్రాంతాలకు తరలివస్తారు. అదొక పెద్ద కొందిడీకి సమస్య అవుతుంది. భారతదేశం నుంచి తరిమివేయబడిన కోటి మందికి ఇంకా మేము చోటు చూపటం పూర్తి కాలేదు. అటువంటి సమయంలో ఇదంతా దావానలే ఇక చెప్పక్కరలేదు.

మా దేశానికి శత్రువులవల్ల సేవ చాలునని కొందరు అభిప్రాయపడుతున్నారు. అది మా అవసరాలను సర్దిగా అర్థంచేసుకోనివారు అనేమాట.

నీగ్రో యువతి మానభంగం: 4 గురు తెల్లవాళ్లకు జీవితఖైదు

ఉల్లాహాసీ (ఫ్లారిడా), జూన్ 22: నీగ్రో యువతిని మానభంగంచేసినందుకు నలుగురు శ్వేతజాతి యువకులకు జీవితఖైదు విధించారు. ఈ యువతి ఇక్కడ ఒక కళాశాలలో విద్యార్థిని. ఒకరోజు కళాశాలలో నృత్యప్రదర్శన అనంతరం ఈ నలుగురూ యీమెను కారులో తీసుకుపోయారు.

ఈ యువకులను దోషులుగా నిర్ణయిస్తూ, మరణశిక్షను విధించవలదని జూన్ 14 న జూరీ సిఫార్సు చేసింది. ఇప్పుడు కోర్టువారు వారికి జీవితఖైదు విధించారు.

శ్వేతజాతి యువకులను రెచ్చిపోనందుకు అనేకమందినీగ్రోలకు ఫ్లారిడాలో మరణశిక్ష విధించారు. కాని నీగ్రో యువతిని కాపాడిన శ్వేతజాతివారికి కోర్టువారికి ఇంతవరకూ మరణశిక్షను విధించలేదు.

గంటల పంచాంగం

వికారినామ సం॥ జ్యేష్ఠ బ॥ చతుర్థి 1959 సం॥ జూన్ 24 బుధవారం
బు॥ చతుర్థి 15.4 క్రి॥పం 8-55
వర్జ్యం 12-51 ల 14-26 కు.
బు॥ పంచమి జూన్ 25 గురువారం
గు॥ పంచమి 14-11 ప॥నిమ 8-34
వర్జ్యం 15-55 ల 17-38 కు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యొకరించిన
వరకర యప్రియము తన మనంబున కగు దా
నొంటుకు నవి పేయుకునికి
వరాయణము పరమదరపతముల కెల్లన్
(మహాధారము)

వికారినామ సం॥ జ్యేష్ఠ బ॥ చతుర్థి
బుధవారం

టిబెట్ సమస్య

దలైలామా భారతదేశానికి వచ్చిన తర్వాత మొట్టమొదటి సారిగా మొన్న 20 వ తేదీన పత్రికావిలేఖరుల సమావేశంలో వెల్లడించిన విషయాలు, ఇంత వరకూ చైనా ప్రచారాన్ని విశ్వసించి, అపోహలకు లోనైన వారికి కనువిప్పు కాగలదు. తన నెవరూ బలాత్కరించి భారతదేశానికి తీసుకొనిరాలేదని, భారతదేశంలో తన సంచారంపై ఎటువంటి నిర్బంధాలు లేవని, టిబెట్‌లో చైనా హింసాచర్యలను గురించి తను చెబుతున్న విషయాలమీద నమ్మకం లేనట్లయితే అంతర్జాతీయ సంఘాన్ని వేసి వాటిని పరీక్షా చేయించవచ్చని దలైలామా స్పష్టం చేశారు.

టిబెట్ సమస్య శాంతంగా సమాలోచనలద్వారానే పరిష్కారమవాలని తన అభిమతమని, సంస్కరణలకు వ్యతిరేకిని కానని "అయితే బలాత్కారమేమీ లేకుండా అంతర్జాతీయ సంప్రదాయాలకు, టిబెట్ ఆచారాలకు, ప్రజల అభీష్టానికి అనుగుణంగా"నే అమలు జరపాలని విశదపరస్తూ, ఈ వ్యవహారం పరిష్కారమవడానికి దలైలామా కొన్ని సూచనలు చేశారు. వాటిల్లో ముఖ్యమైన సూచన భారత ప్రధాని శ్రీ నెహ్రూ, చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై సమావేశమై టిబెట్ సమస్యను పరిష్కరించాలన్నది. ఇది చాలా సమంజసమైన సూచన; వాస్తవానికి ఇంతకన్నా ఉత్తమ పరిష్కార మార్గం లేదు. కాని టిబెట్ తన సొంత వ్యవహారమని, ఒకరి ప్రమేయం అనవసరమని చెబుతున్న చైనా భారతప్రధానితో ఈ సమస్యపై సమాలోచనలకు అంగీకరిస్తుందా అన్నది సందేహం. టిబెట్‌పై భారతదేశానికి రాజకీయమైన ఆశలేవీ లేవని, సాంస్కృతికంగా, మతవిషయకంగా చిరకాల బాంధవ్యమే ఈ సమస్యా పరిష్కారానికి భారతదేశాన్ని ప్రేరేపిస్తున్నదని చైనా ఇప్పటికైనా గ్రహించగలిగితే ఉభయదేశాల ప్రధానుల సమావేశం సాధ్యమవుతుంది. టిబెట్ వ్యవహారం శాంతంగా తేలిపోవడానికి వీలు ఏర్పడుతుంది.

నెహ్రూ మధ్యవర్తిత్వం మీదవున్న సంపూర్ణ విశ్వాసం వల్లనే తాను సూచన చేశారు గాబట్టి, దలైలామా కూడా పరిష్కారానికి ముందుగానే కొన్ని షరతులు జోడించకుండా సంతకం చేశారు. ఆమోదార్హం తనకు, భారత రాష్ట్రపతికి సంతోషం జన్మస్థానాలు కాబట్టి వాటిని చేర్చి 'మహాటిబెట్' నిర్మించాలని, 1951 ఒప్పందాన్ని రద్దుచేసి పూర్వం ఉన్న అధికారాలన్నిటినీ ఇవ్వాలని అప్పుడే తను స్వదేశం వెడతానని దలైలామా అన్నారు. ఒకవైపు మధ్యవర్తిత్వం కోరుతూ, మరోవైపు ఇటువంటి అభిప్రాయాలు వెల్లడించడం ఉచితం కాదేమో.

జరిగిపోయిన నాటి దద్యాన్ని కాదు ఇప్పుడు కావలసినది. టిబెట్ ప్రజల స్వపరిపాలనాధికార ప్రతిపత్తికి, వారి మత సాంస్కృతిక స్వేచ్ఛకు భంగం లేనివిధంగా ఈ సమస్య శాంతంగా, సమరసంగా పరిష్కారం కావడమే. ఈ సమస్యతో సంబంధం ఉన్న వివిధ పక్షాలు, సమరస పరిష్కారానికి కృషి చేయడం ప్రధాన కర్తవ్యం. చైనాకూడా ఇటు యుగయుగాల భారత ప్రజాస్నేహాన్ని, అటు టిబెట్ ప్రజల అభీష్టాన్ని పాటించి దలైలామా చేసిన ఈ సూచనను పరిశీలిస్తే సమస్య పరిష్కారం కావచ్చును.

శ్రీశైల జీర్ణోద్ధరణ

అతిప్రధానమైన, అతిపవిత్రమైన మూడు పుణ్యక్షేత్రాలకు నోచుకున్న తెలుగు ప్రజలు అదృష్టవంతులు. ఈ మూడింటిలో ఒకటి నిత్యనూతనమై విలసిల్లే తిరుపతి క్షేత్రం. ఈ క్షేత్రాన్ని యాత్రికులు సందర్శించని రోజు అంటూ వుండదు; యాత్రికులకు ఇక్కడ వున్న సౌకర్యాలు ప్రశంసనీయమైనవి. ఇక పోతే, రెండవ క్షేత్రం భద్రాద్రి: ఇది కూడా భక్తులను విరివిగా ఆకర్షించే క్షేత్రమే. ఉన్నంతలో అక్కడి సౌకర్యాలు కూడా మెచ్చుకోదగినవే. వాటిని అభివృద్ధిచేయడానికీ, కొత్తగా నూరు గదుల ధర్మశాల నిర్మించడానికీ ప్రయత్నాలు జరుగుతున్నవి. మూడో దిద్వాదశజ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలమహాక్షేత్రం. తరతరాల అశ్రద్ధవల్ల జీర్ణావస్థలో పడిపోయిన ఈ పుణ్యక్షేత్రాన్ని యాత్రికుల సౌకర్యం విషయమై తిరుపతికి సమదీటుగా చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. హిందూ దేవాదాయ ధర్మదాయాల కమిషనర్ శ్రీ లక్ష్మయ్య శ్రద్ధాసక్తులతో శ్లాఘనీయమైన కృషి చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇరవై లక్షల ఖర్చుపెట్టి కొండలమీదికి ప్రత్యేక రస్తా నిర్మించి బస్సు ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేసింది. ఏమైనప్పటికీ ఈ మహాక్షేత్రం నిత్యయాత్రా స్థలం కావాలంటే, ఇంకా ఎన్నో సౌకర్యాలు సమకూర్చుకోవలసి వున్నది. ఈ సంవత్సరం మహాశివరాత్రికి ఎన్నో ఏర్పాట్లుచేసినప్పటికీ అవి చాలలేదు. కనీసం ఐదు లక్షల రూపాయలైనా వుంటేగాని కొన్ని కనీస సౌకర్యాలైనా కుదరవని కమిషనర్ ఇదివరలో ప్రకటించి వున్నారు. యాత్రికులవల్ల వచ్చే రాబడి క్రమక్రమంగా ఎక్కువవుతున్నమాటవాస్తవమే. నిత్యయాత్రాస్థలమై విరాజిల్లినప్పుడు ఇంకాఎక్కువ ఆదాయం వచ్చే వీలున్నది. ఇందుకు తీవ్రకృషి అవసరం.

ఈ మధ్య ఆంధ్ర రాజధానిలోని ఆర్యవైశ్య భవనంలో జరిగిన పురప్రముఖుల సభలో రాష్ట్ర అంతరంగికశాఖమంత్రి శ్రీ మండుముల నరసింగరావు శ్రీశైలజీర్ణోద్ధరణకు ప్రజలు ఉదారంగా విరాళాలు ఇచ్చి సహాయపడాలని విజ్ఞప్తి చేశారు. అదే సభలో పలువురు నర్తకప్రముఖులతో, మంత్రులతో ప్రత్యేకవిరాళ సేకరణ సంఘం ఏర్పడడం హర్షించవలసిన విషయం. ఈ నెలాఖరునుంచీ జంటనగరాలలో వీరు విరాళాల సేకరణకు గట్టి ప్రయత్నం చేయదలిచారు. ఒక్క రాజధానిలోమాత్రమేగాక ఈ విధమైన సంఘాలు ప్రతిపల్లెలోనూ ప్రతి పట్టణంలోనూకూడా పని చేయడం అవసరం.

సహకార సేద్యం

రైతుల్ని పక్కకి పెట్టరని మంత్రిమండలి హామీ

హైదరాబాద్, జూన్ 22: సహకార సేద్యం అంశానికి సంబంధించి కొత్తదేశమని, అమలుపరచడమన్న ప్రస్తుత సేద్యపద్ధతికి ప్రాతిపదిక తప్పనిసరి అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో గోష్ఠిజరుపుతూ అన్నారు.

సహకార సేద్యపద్ధతి అమలులోకి వచ్చినప్పుడు నిజానికి యే రైతునీ నష్టం చేయబడదని ముఖ్యమంత్రి అన్నారు. అయితే ప్రభుత్వం సహకార సంఘాలకు ఒక సహకార సంఘం ఒకటి ఏరిభూములు పెడితే ప్రభుత్వం సహకార సంఘానికి తొలిప్రాధాన్యం ఇస్తుందని ఆయన చెప్పారు.

సహకార సేద్యపద్ధతిని అవలంబించవలసిందిగా ఎవ్వరిమీదా, ఎటువంటి తీడీ జరగదని, అది రైతులఇష్టానికి వదిలివేయబడుతుందని ముఖ్యమంత్రి వక్కాణించారు.

గిటుబాటుకొని చిన్నచిన్న మధ్యతరగతి రైతులు పదిమందికంటే ఎక్కువగా వుంటుంది. ప్రభుత్వ సహాయంకూడా తగినంత వెంటనే లభిస్తుంది—అని ముఖ్యమంత్రి అన్నారు.

చిన్నచిన్న మధ్యతరగతి రైతులు ఇనాభావంవల్ల వ్యవసాయానికి విద్యుచ్ఛక్తిని వినియోగించుకో లేకుండా వున్నారు. అటువంటివారు పరుగుమీద కలిసే అవసరమైనపక్షాన్ సమకూరటమే కాక, ఉమ్మడిమీద ప్రభుత్వాన్నుంచి ఎక్కువ సహాయం పొందగలుగుతారు అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

దేశంలో 25 లక్షల మందికి క్షయ

న్యూఢిల్లీ, జూన్ 21: భారతజనాభాలో దాదాపు నూటికి యిద్దరు చొప్పున క్షయవ్యాధితో బాధపడుతున్నారని క్షయవ్యాధిపై భారత ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పి. వి. బెంజమిన్ నిల్లడించారు. అంటే దేశంలో క్షయవ్యాధి పీడితుల సంఖ్య సుమారు 25 లక్షల దాకా ఉంటుందని బి. సి. జి. దినోత్సవ సందర్భంలో, ఢిల్లీ ఆకాశవాణి కేంద్రంనుంచి ప్రసంగిస్తూ డాక్టర్ బెంజమిన్ తెలిపారు.

ఈవ్యాధి కేవలం ఒక్క పట్నాల్లో మాత్రమే అంటే పెట్టుకొనిలేదనీ గ్రామాల్లో కూడా ప్రబలంగానే ఉన్నదనీ వీరు చెప్పారు. పట్నాల్లో ముఖ్యంగా బీదా బిక్కీ ఉండే ప్రాంతాల్లో నూటికి అయిదుగురు దాకా కూడా క్షయతో బాధపడుతున్నట్లు సర్వేవల్ల తేలిందన్నారు.

క్షయవ్యాధిని నిరోధించటానికి బి. సి. జి. టీకాల పద్ధతి ఒక్కటే కాదు. అయితే స్వల్ప వ్యవధిలో కొద్ది ఖర్చుతో, క్షయవ్యాధినుంచి కాపాడటానికి దీనిని విస్తారంగా వాడుతున్నారు. దేశంలో వెయ్యి మందిపైచిలుకు యీ బి. సి. జి. టీకాలు వేయటంలో నిమగ్నులై ఉన్నారు. ఇంతవరకు 450 లక్షల మంది యీ టీకాలు వేయించుకున్నారు, అని డాక్టర్ బెంజమిన్ తెలియజేశారు.

లాహోర్, జూన్ 23: బ్లాక్ మార్కెట్‌లో ఒక కారును అమ్మిన నేరానికి కక్షిదారు అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ రక్షణమంత్రి శ్రీ ఎం. ఎ. ఖుర్రోను సుప్రీంకోర్టు నిన్న జామీను మీద విడుదలచేసింది.

కరాచీ ప్రత్యేకజడ్జి శ్రీ ఖుర్రోకు రు 2½ లక్షలు జరిమానా, ఐదు సంవత్సరాలు కఠినశిక్ష విధించారు. ఈ తీర్పుపై అపీల్ చేసుకు వేసుకు సుప్రీంకోర్టు ఇప్పుడు ఆయనను అనుమతించింది.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 23:

బండి రెడి	రు. 193 15 0
బంగారం రెడి	రు. 120 2 0
వెండి	రు. 78 6.0

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఓ. ఇ. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 22: ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యక్షుడు 1959 మార్చిలో నిర్వహించిన ఓ. ఇ. మొదటి, రెండవ మరియు పంచవత్సరం (సివిల్) ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం మైనింగ్, మూడవ త్సరం పరీక్షలలో ఈ క్రింది విద్యార్థులు కృతార్థులైనారు.

మొదటి సంవత్సరం బి. ఇ.

(కొత్త నిబంధనల ప్రకారం)

రోల్ నంబరు:— 1 టు 4 6 7 8 13 15 టు 19 27 34 35 37 39 40 43 49 టు 52 55 56 61 64 65 68 70 టు 73 75 టు 81 83 84 86 93 95 టు 100 02 03 05 07 11 టు 14 16 22 23 42 44 51 52 55 56 57 61 64 66 67 68 72 73 74 79 టు 82 84 85 87 90 టు 97 99 202 10 19 22 24 25 26 29 30 31 35టు38 40 41 42.

ఈ కిందివంబర్ల విద్యార్థులు ఈ కింద పేర్కొన్న వాటిల్లోతప్ప మిగతా అన్నింటిలో కృతార్థులైనారు:

ఇంగ్లీషు: 12 23 24 41 44 69 85 91 92 117 30 33 37 58 59 62 209 12 16 21 27.

గణితం మొదటి పేపరు: 11 1?4.

గణితం రెండవ పేపరు: 31 48 54 118 19 ?3 70 71.

అప్లయిడ్ ఫిజిక్స్-కెమిస్ట్రీ: 5 109 69 83 213 17.

సివిల్ ఇంజనీరింగ్ : 101 121.

పెయింట్ ఆఫ్ మెటీరియల్స్-థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్: 58.

డ్రాయింగ్, (థియరీ) 28 36 42 45 47 59 94 104 10 20 26 35 38 39 46 48 49 53 88 89 215 20.

మొదటి సంవత్సరం

బి. ఇ. (పాతనిబంధనల ప్రకారం)

ఈ క్రింది విద్యార్థులు కృతార్థులైనారు:-253 55 58 61 64 65 67 76 79 80 82 89.

ఈ కిందివారు పరీక్షలు పూర్తిచేశారు: 292 టు 313.

ఈ కింది నంబర్ల విద్యార్థులు దిగువ పేర్కొనిన వాటిల్లో తప్ప మిగతా అన్నింటిలో కృతార్థులైనారు:

అప్లయిడ్ మాథమాటిక్స్:- 270 273.

పర్చేయింగ్ ప్రాక్టికల్ :-277.

ఇంజనీరింగ్ డ్రాయింగ్ థియరీ:- 260 9091 ఎలిమెంట్స్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ !-256 66.

వర్క్ షాప్ ప్రాక్టీస్ ప్రాక్టికల్స్:- 257 62 74.

బి. ఇ. రెండవ సంవత్సరం (సివిల్)

ఈ కింది విద్యార్థులు కృతార్థులైనారు: 304 05 08 10 11 12 14 టు 23 26 27 29 31 32 33 35 37 39 40 42 44 టు 50 52 54 55 56 59 టు 64 66 67 68 70 టు 74 76 78 79 80 82 టు 92 94.

రోల్ నంబరు 396 విద్యార్థి పరీక్షను పూర్తిచేశాడు.

ఈ కింది విద్యార్థులు దిగువ పేర్కొన్న వాటిల్లోతప్ప మిగతా అన్నింటిలో కృతార్థులైనారు:

ఫ్యూయర్—అప్లయిడ్ మాథమాటిక్స్ 306.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్—థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ (థియరీ) 307 09 13 24 30 36 53 75 95.

సివిల్ ఇంజనీరింగ్ డిజైన్ (థియరీ) 334.

పర్చేయింగ్ ప్రాక్టికల్ : 325.

ఇరిగేషన్ : 365.

బి. ఇ. (రెండవసంవత్సరం ఎలెక్ట్రికల్)

ఈ కిందివారు కృతార్థులైనారు: 398 401 02 04 07 08 12 14 16 17 18 21 22 26 27 28 32 35 36.

ఈ కింది నంబర్ల విద్యార్థులు ఈ దిగువ పేర్కొనిన వాటిల్లో తప్ప మిగతా అన్నింటిలో కృతార్థులైనారు:

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్-థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ (థియరీ): 397 400 03 05 19 34.

మెషిన్ డిజైన్ - డ్రాయింగ్ (థియరీ) : 433.

ఎలెక్ట్రికల్ మెజర్మెంట్స్: 411 13 25 48.

బి. ఇ. (రెండవ-మెకానికల్)

ఈకింది నెంబర్ల విద్యార్థులు కృతార్థులైనారు: 450 టు 53 55 56 58 59 60 62 టు 70 72 74 76 79 టు 85 88 89 92 93 95 97 98 500 02 08.

రోల్ నంబరు 515 విద్యార్థి పరీక్షు పూర్తిచేశాడు.

ఈదిగువ పేర్కొనిన నంబర్ల విద్యార్థులుకింద వివరించిన వాటిలో తప్ప మిగతా అన్నింటిలో కృతార్థులైనారు.

ఫ్యూయర్ -అప్లయిడ్ మాత్స్: 494.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ (థియరీ) : 454 61 71 73 77 503 11.

హైడ్రాలిక్స్ (థియరీ): 501.

అప్లయిడ్ థర్మాడైనమిక్స్ థియరీ: 457 513.

థియరీ ఆఫ్ మెషిన్స్ ; 466 87 91 509 10.

బి. ఇ. (మూడవ సివిల్)

ప్రశంసపట్టి మొదటి తరగతిలో: 548 ఎస్. రాఘవాచారి, 539 ఎల్. ధర్మారెడ్డి, 543 ఎన్. కె. ఆదిమూర్తి, 532 ఎస్. మల్లయ్య, 538 కె. ఎస్. గోపాలకృష్ణమాచారి, 546 మహమ్మద్ అబ్దుల్ రహమాన్‌ఖాన్. 547 పురుషోత్తం అగర్వాల్, 564 ఎస్. వి. నారాయణ్ రెడ్డి, 550 డి. బాబారావు, 533 ఎస్. మారుతి, 535 మహమ్మద్ యాకూబ్, 540 ప్రభాకర్ సరోజ్, 568 కె. కృష్ణారావు, 537 విద్యాధర్ పాన్సే, 567 దివాకర్ నల్లిగ్ కర్.

రోల్ నంబర్ శ్రేణిలో రెండవ తరగతిలో: 516 17 19 టు 22 25 28 టు 30 34 36 42 44 49 51 టు 53 55 టు 63 65 66 69 70 71 73 75 టు 78 82 84 88 90 టు 55.

కింద పేర్కొనిన వాటిలో తప్ప మిగతా అన్నింటిలో ఈ దిగువ నంబర్ల విద్యార్థులు కృతార్థులైనారు:

ఆర్. సి. సి. డిజైన్ అండ్ డ్రాయింగ్ (థియరీ) 580 585.

కమ్యూనికేషన్స్ (ప్రాక్టికల్) : 578.

ఆర్కిటెక్చర్ -టౌన్ ప్లానింగ్ (సివిల్) 514.

బి.ఇ.(మరాడవ-మైనింగ్)

ఈ కింది నంబర్ల విద్యార్థులు కృతార్థులైనారు: 643 44 46 టు 55 57 58 60 61 62 66.

దిగువ పేర్కొనిన వాటిలో తప్ప మిగతా అన్నింటిలో ఈ కింది నంబర్ల విద్యార్థులు కృతార్థులైనారు:

ఎలెక్ట్రిసిటి థియరీ: 642 45 63 64 65.

మైనింగ్ మూడవ-మెచినరీ : 669.

కమ్యూనిస్టు ప్రభుత్వ రాజీనామా, లేదా రాష్ట్రపతి పరిపాలన

కేరళలో ప్రస్తుత విషమస్థితికి విరుగుడు: జయప్రకాష్ సూచనలు

ముస్సూరీ, జూన్ 22: కేరళ 'ప్రజా విప్లవం' కులమత విభేదాల మూలంగా బయలుదేరిందనిగాని, లేదా అధికారం కోసం ప్రతిపక్షాలు యీ ఉద్యమం ప్రారంభించినట్లు గానీ చెప్పే వీల్లేదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తెలియజేశారు.

కేరళ పరిస్థితిని చక్కబెట్టటానికి మూడే మార్గాలు ఉన్నాయని వీరన్నారు. 1. ప్రభుత్వము, ప్రజలు, గౌరవప్రదమైన ఒక సమాధానానికి రావటం, ఇదే జరిగే పని కొరకు. 2. కేరళ ప్రభుత్వం రాజీనామా చేయటం, 3. పరిపాలనను రాష్ట్రపతి స్వీకరించటం.

"కేరళలో అధిక సంఖ్యాకులు కమ్యూనిస్టు పాలనను ప్రతిఘటిస్తున్నారు. ప్రభుత్వం రాజీనామాచేసి పరిస్థితులు అనుకూలించటంతో సరైన పద్ధతిగా ఎన్నికలు జరిపించటం మినహా మరేపని చేసినప్పటికీ వారిని మెప్పించటం సాధ్యంకాదు.

ప్రధానమంత్రి, కేరళకు వెళుతున్న యీ సమయంలో పరిస్థితి ఏమిటో వివరించి తోడ్పడటానికి కొన్ని సూచనలు చేయటం మంచిదని భావిస్తున్నాను.

నెలా నెలా పదిహేనుగోజుల క్రిందట నేను కేరళలో పర్యటించాను. అప్పుడక్కడ గూడుకట్టుకున్న తుపాను గురించి నాపర్యటన ముగించటంతోనే గట్టిగా హెచ్చరించి గూడా ఉన్నాను. రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నిత్యమూ జరిగే ప్రదర్శనల మాదిరి దీనిని పరిగణించరాదని అప్పట్లా స్పష్టంచేశాను. నామాటను అప్పుడు ఎవ్వరూ లక్ష్యపెట్టలేదు. తీరా ఇప్పుడు పరిస్థితి విషమించి పరిమించలేనంతోనే నాయకులంతా మేల్కొన్నారు.

ఈ అధికారోపణను ప్రారంభించటానికి కాంగ్రెసు పార్టీకిగానీ, ఇంకా ఇతర ప్రతిపక్షాలకుగానీ ఎంతమాత్రం బాధ్యతలేదు. చర్చిలు, నాయర్ సేవా సంఘము కలిసి తీసుకొనిరాకలిగిన యీ ప్రజావిప్లవాన్ని కొన్నికొన్నిసార్లు కులతత్వంక్రింద పేర్కొన్నారు. ఈ కులతత్వం అనేమాటను ఉపయోగించే టప్పుడు జాగ్రత్తగా వాడటంనుంచిక. అన్నికులాలవారూ ఓటు వేయడం ఒకటి అధికారోపణ లేవ దీనినప్పుడు అది కులతత్వం కాదు.

ప్రజాస్వామ్యంలో, ప్రభుత్వాన్ని మార్చటానికి శాంతియుతమైన ప్రత్యక్ష నిర్వహణ అయినప్పటికీ ఉపయోగించడం ఉచితం కాకపోతే చేసి ఒప్పుకోను.

ఎన్నికల్లో వోటులన్నవోట్లలో నూటికి 35 వోట్లు మాత్రమే కమ్యూనిస్టుపార్టీకి లభించాయి. దీనినిబట్టి నిజంగా కేరళ ప్రజల్లో అధిక సంఖ్యాకులు, ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తూ, రాజీనామా చేయాలని గట్టిగా కోరుతున్నట్లు తేలుతుంది.

ఈ విషయాలను అన్నిటినీ దృష్టిలో పెట్టుకున్నట్లయితే, ప్రభుత్వాన్ని మార్చటానికి వచ్చే ఎన్నికలదాకా ప్రజలు కనిపెట్టుకొని ఉండాలని చెప్పటం ఎంతో అసమంజసమైనదిగా తోచదనమ్మ.

కమ్యూనిస్టుప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెసు ప్రభుత్వాలుగూడా చేస్తున్నాయన్నంత మాత్రంచేతనిస్థితి మారదు. కాంగ్రెసు ప్రభుత్వాలకూడా, ప్రజలకు కేరళప్రజలు బాధ్యులు కారు. అట్లాఅని వారిని బాధపెట్టే వీల్లేదు.

ఈ ఉద్యమంలో కాంగ్రెసు పాల్గొనాలా? పాల్గొనకూడదా? అనేది కేరళలో సమస్యకాదు. తమ హక్కులు భగ్నం కావని ప్రజలకు నచ్చచెప్పటం ఎట్లా? అన్నదేఅక్కడి సమస్య.

ప్రభుత్వం రాజీనామాచేసి, ఎన్నికలు జరిపితేనే వారికి సంతుష్టికలిగేటట్లు స్పష్టం అవుతున్నది. కేరళప్రభుత్వం రాజీనామా చేయరాదనే నిశ్చయించుకున్నట్లుగూడా స్పష్టంగా కనిపిస్తున్నది.

ప్రజాస్వామ్యంలో శాంతియుతమైన ప్రత్యక్ష నిర్వహణ తప్పు అయితే, ప్రజల్లో అధిక సంఖ్యాకులు, ప్రభుత్వం పోవాలని గట్టిగా కోరుతున్నప్పుడు పెట్టుబడి అరెసులుచేసి, కాల్పులు జరిపి, అధికారానికి అంటిపెట్టుకొని కూర్చోటానికి ప్రయత్నించటం ప్రజాస్వామిక ప్రభుత్వానికిక్రకు మేవా? అని శ్రీ జయప్రకాష్‌నారాయణ్ ప్రశ్నించారు.

స్వరాజ్యం వచ్చిన తిరువాత తులాటి ప్రజాఉద్యమం రావటం కేరళలోనే ఆరంభమని వీరన్నారు.

38 మంది విద్యార్థినులు సహా సోమవారం 1100 అరెస్టులు

నెహ్రూ రాక సందర్భంలో కేరళలో ఉద్యమ తీవ్రత: కేంద్రప్రభుత్వ జోక్యానికి విజ్ఞప్తి

తిరువనంతపురం, జూన్ 22: ప్రత్యక్షచర్య, పాఠశాలలను మూసివేయాలన్న ఉద్యమాలసందర్భంగా కేరళరాష్ట్రంలోని వివిధప్రాంతాలలోను నేడు 1100 మందిని అరెస్టుచేసినట్లు అధికారులద్వారా తెలిసింది. ప్రత్యక్షచర్యలో నేడు తొలిసారిగా విద్యార్థినులుకూడా పాల్గొన్నారు. వీరిలో 38 మందిని అరెస్టుచేశారు.

కేరళలో ప్రజాస్వామ్యానికి మనుగడ ఉండాలంటే, రాష్ట్రాన్ని తోడేళ్ల స్వాధీనం చేయరాదనీ, తక్షణమే జోక్యం కలుచచేసికోవాలనీ కేంద్రప్రభుత్వానికి కేరళ విమోచనోద్యమ కార్యాచరణసంఘం విజ్ఞప్తిచేసింది.

ప్రస్తుతం పొడుతున్న ఉద్యమం ప్రజాస్వామ్య సూత్రాలకు, సంప్రదాయాలకు, రాజ్యాంగానికి విరుద్ధమైనదనే భావాన్ని కలుగచేయాలని కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారని యీ ప్రకటనలో పేర్కొన్నారు. ఒక రాష్ట్రం వ్యవహారాలలో జోక్యం కలుగచేసికొని, పరిపాలనాభారాన్ని వహించే అధికారం రాజ్యాంగరీత్యా కేంద్రానికి ఉన్నదనీ, ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకూ తాత్కాలికంగా రాజ్యాంగాన్ని రద్దుచేసి, అధ్యక్షుని పరిపాలనను నెలకొల్పాలని మాత్రమే ఆందోళన చేస్తున్న అన్ని పక్షాలవారూ కోరుతున్నారనీకూడా తెలిపారు. కొత్త లిక్కులకు అవ్వారంలో యీ ఆందోళన సాగుతోందన్న వాదనకు, యదార్థాలకు సంబంధం లేదన్నారు. ఈ ఉద్యమానికి కులమతాలతో సంబంధంలేదనీ, కేరళలోని కమ్యూనిస్టేతరులంతా ప్రభుత్వ రాజీనామా కోరుతున్నారనీ పేర్కొన్నారు.

తిరువనంతపురంలో నెహ్రూ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

యుతంగా సాగుతున్నదనిగాని, ఉద్యమానికి అరాజక స్వభావం వచ్చిందనిగాని, నెహ్రూ అభిప్రాయపడినట్లు తెలవరు తోచలేదని కూడా శ్రీ పద్మనాభన్ చెప్పారు.

కేరళ పరిస్థితి నెహ్రూ క్షుణ్ణంగా అవగతం చేసికున్నట్లు తెలకు వస్తుకం కుదిరినదని, ప్రజల మనోభావాలనుగురించిగాని ప్రభుత్వాలు చక్కబెట్టాలనుగురించిగాని ఆయనకు ప్రత్యేకం చెప్పవలసిన పని లేదనికూడా తెలిసినదని సమర సమితి నాయకులు చెప్పారు.

"మేమీ ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు, తప్పకుండా పరిష్కారాన్ని సాధించగలమని నేను గట్టిగా నమ్మాను. ప్రధానమంత్రితో చర్చలవల్ల నానమ్మకం మేమీ కెదురవలేదు. కాంగ్రెస్ తన ఉద్యమాన్ని విరమించనదని నా దృఢ విశ్వాసం" అని పద్మనాభన్ అన్నారు.

శ్రీ పట్టం తానుపిళ్ళైకూడా ప్రధానమంత్రికి పరిస్థితి పూర్తిగా అవగతమైందని నాకు నమ్మకం కుదిరింది. కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించాలని అంగీకరించి తగినన్ని కారణాలున్నాయని నేను నెహ్రూకు చెప్పాను" అని విల్లడించారు.

"పరిస్థితి సవివరంగా నెహ్రూకు తెలియపర్చాను. మా చర్చల సందర్భంలో మంత్రివర్గ రాజీనామా ప్రస్తావన ఎక్కడా రానేలేదు" అని కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ గోవిందన్ నాయర్ అన్నారు.

భూసంస్కరణలు, సహకార సంస్థల పునర్వ్యవస్థీకరణలాంటి కొన్ని ప్రజోపయోగ వృత్తికర సాంఘిక శాసనాల మూలంగా ఈ గొడవ ప్రారంభమైందని నేను నా సహచరులు ప్రధాన మంత్రికి వివరించాము అని శ్రీ నాయర్ చెప్పారు.

ప్రధాన మంత్రి ఇవాళ కొందరు వ్యక్తులను కూడా కలుసుకున్నారు. పాయంకొలం ముస్లింలీగు ప్రతినిధులు కలుసుకుంటారు.

సన్నటి చర్చలు

తిరువనంతపురం జూన్ 22: ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాదుతోను, ఇతర రాష్ట్రనూర్యులతోను ఒక గంటకు పైగా రాష్ట్ర పరిస్థితిని గూర్చి చర్చించారు.

రేపు తిరిగి విరివిన్న మాటలు జరుగుతాయి. దీనిలోగా ప్రధాన మంత్రి కాంగ్రెస్ వారిని, కేళలిక్కు బిషప్పులను, తిక్కుంగల ప్రతిపక్ష నాయకులతోను మాట్లాడుతారు.

ప్రధాని మంత్రితో మట్లాడ్డం పూర్తి కాగానే, ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాడి రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ పనూ వేశంలో పాల్గొనడానికి బయలుదేరి వస్తారు. ఈ సమావేశం అత్యవసరంగా ఏర్పాటు చేయబడింది. భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ గూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

ప్రధాన మంత్రితో సంతవాలు ముగిసిన అనంతరం సంటనే పత్రికలవారు శ్రీ నంబూద్రిపాదు నుకలుసుకొని, మాటలు ఎట్లా నడిచాయని, ఏమి నడిచాయని అడిగారు. కాని ఆయన ఆ మాటల వివరాలు బయట పెట్టడానికి విలేవన్నారు. "ఇప్పుడు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కార మార్గాన్ని గూర్చి ఆలోచనలు జరిగాయి" అనిమాత్రం చెప్పారు.

అయితే ఈ సందర్భంలో కేళలిక్కు సాగుతున్న ప్రభుత్వ వ్యతిరేకోద్యమ వ్యాప్తినిగూర్చి, వ్యక్తిగతమర్యాదలను గూర్చిగూడా వీరు చర్చించినట్లు తెలుస్తోంది.

ప్రధానమంత్రి కేరళలో దిగగానే, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పాదిక్ అలీ ఆయనను కలుసుకొని, కేరళ పరిస్థితిని గూర్చి తాను తెలుసుకున్న విషయాలను ఆయనకు తెలియజేశారు.

కేరళ మంత్రులతో మంతనాలు పూర్తిఅయిన అనంతరం శ్రీ నెహ్రూ కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గంతో మాట్లాడారు. ఈ మాటలలో కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పాదిక్ అలీ గూడా పాల్గొన్నారు.

విమానాశ్రయంలో శ్రీ నెహ్రూ దిగినప్పుడు ప్రభుత్వ వ్యతిరేకులు వ్యతిరేక నినాదాలుచేసినట్లే, ప్రభుత్వానుకూలురు, అనుకూలనినాదాలు చేశారు. బయటచేరిన జనం, కేరళ మంత్రులు విమానాశ్రయానికి వస్తున్నప్పుడు, తిరిగిపోతున్నప్పుడు కొంచెంగా అల్లరిచేశారు.

కేరళలో అన్నివర్గాలతోను మంతనాలుజరిపి, పరిస్థితిని చక్కబెడదామనే ఉద్దేశంతో ప్రధాన

ఇండ్ల కట్టడములు కూడ యోగపడు



ఇనుప సామానులకు
కేట్లాగు ఉచితము
తరువత్తుతరాలు ఇంగ్లీషులో వాయండి.
MADURAI IRON WORKS,
97-3, South Avani Street,
MADURAI (S. I.)

కావలెను

సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ సంస్కృత్ ఎడ్యుకేషన్ వారిచేనదుపబడు సంస్కృత పాఠశాలలో ఇంగ్లీషు, హిందీ స్టడీస్, అరిత్ మెటిక్, బోధించుటకు గ్రేడ్ గల ఉపాధ్యాయులు, పట్టభద్రులు, ఇన్టర్, ట్రేయిన్డు ఉపాధ్యాయులు కావలెను. అభ్యర్థులకు తెలుగులో చక్కని ప్రవేశము ఉండవలెను. జీతము అర్హతలను బట్టి యివ్వబడును. దరఖాస్తులను వెంటనే పంపుగు. సెక్రటరీ,
సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ సంస్కృత్ ఎడ్యుకేషన్. శ్రీ రంగనిలయం, గాంధీ బజార్ రోడ్, హైదరాబాద్.

జనతా కాలేజి,
గుంటూరు-1.

కనీసము S.S.L.C., మెట్రిక్; ప్యాసయినవారు భారతి ప్రథమ్యయుచేరికగ్రాజు కొబడి, గొప్ప ఉద్యోగ అవకాశములు గల A.C.W.A. (లండన్) తప్పినవారు డి.కాం (ఢిల్లీ, బొంబాయి) కోర్సులు చదవ వచ్చును.
మెట్రిక్; S.S.L.C; పి. యు. సి. ఇంటర్, బి.కాం (ఆంధ్రా) లకు సలహాలు పైన శిక్షణ. పూర్తి వివరములకు రాయండి/ M. O. పంపబడును.
డా॥ జె.బి.యస్.ఎన్. రావ్, ప్రిన్సిపాల్.

కృష్ణదేవరాయ పాలిటెక్నిక్
బనగానపల్లి, మహబూబ్‌నగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై పాలిటెక్నిక్ 1959 ఆగస్టు 6-వ తేదీ తెరువబడును. ఇందులో బోధించు సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు డిప్లొమా కోర్సులలో ప్రవేశము గోరువారినుండి దరఖాస్తులు కోరబడుచున్నది. దరఖాస్తు ఫారములు క్రింద సంతకందారునుండి స్వయంగా 0.50 నయా పైసలు, పోస్టుద్వారా 0-75 నయా పైసలు చెల్లించి పొందవచ్చును.
ప్రవేశార్హతలు:
మెట్రిక్యులేషన్ లేక హెచ్.ఎస్.సి. లేక అప్లయిడ్ సబ్జక్టుగాను, లేక హెచ్. ఎస్.సి. (కెమ్) లేక దానికి సమానమైన దానిలో ఉత్తీర్ణత.
వయోపరిమితి:
1-7-59 నాటికి అభ్యర్థులు (15) యేండ్లు నిండినవారుగా వుండవలెను. కాని 21 యేండ్లు ఆ తేదీకి నిండియుండ రాదు. వెనుకబడిన జాతులవారికి ఒక యేడు వయస్సులో సడలింపు చూపబడును. షెడ్యూల్డు కులములు, తెగల వారికు మూడుయేండ్లు సడలింపబడును.
నిర్ణయించిన ఫారంలో భర్తీ చేసిన దరఖాస్తు వెంట, రిజిస్ట్రేషనుఫీజు రు. 3 చెల్లించి, 1959 జూన్ 30 వ తేదీ సా॥ 5 గంటలవరకు దాఖలైన దరఖాస్తులు అంగీకరింపబడును. మరియు దరఖాస్తు వెంట ఈ క్రింది సర్టిఫికేట్లకు అటెస్టెడ్ కాపీలు పంపవలెను. ప్రవేశము వారు దరిజనల్ సర్టిఫికెట్లుదాఖలు చేయవలెను.
(1) ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్టు (2) మార్కుల పట్టీ (3) ప్రవర్తన సర్టిఫికెట్లు (4) షెడ్యూల్డుకులము/షెడ్యూల్డు తెగలు, మరియు యితర వెనుకబడిన జాతులవారైన ఆ విషయం ఋజువు పర్చే సర్టిఫికెట్టు.
మేనేజింగు ట్రస్టీ
రాజా కృష్ణదేవ్ రావు ట్రస్టు
గ్రీన్ గేట్స్, సైఫాబాద్,
హైదరాబాద్-4. (ఆంధ్రప్రదేశ్.)

టెండరు నోటీసు

తెనాలి తాలూకా, జంపని గ్రామములో వేంచేసియున్న శ్రీ చన్నకేశవ, వీరాంజనేయస్వామి వార్ల దేవస్థానముల తాలూకు యీడేగువ చూపిన పనులకు సీలుపేయబడిన టెండర్లు 29-6-59 తేదీ సా. 4 గంటల వరకు మేనేజింగు ట్రస్టీ గారిచే అందుకొనబడును. పదరు టెండర్లు ఆ దినమే తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు పదరు ట్రస్టీ గారి వద్దగి తెలుసుకొనవలెను. పనుల వివరము:- (1) శ్రీ చన్నకేశవాలయ విమానమునకు సిమెంటు ప్లాస్టరింగు వగైరాలు ఎన్ని పేటలు మొత్తము రు. 1250.00 డిపో అలయాన్వయజనుల తత్తడి తోడుపుతో సహా మొత్తము రు. 3600.00 లు శ్రీ వీరాంజనేయులయు విమానమునకు సిమెంటు ప్లాస్టరింగు. మొత్తము రు. 1200.00 లు. పరశేష మొత్తము గా. 6050.00 లు. శ్రీ అళిసెంటు కమిపనగారిచే నిర్మింపబడిన మొత్తము గా. 1720.00 లు. అంగీకరింపబడిన మొత్తము గా. 4330.00 సీపాజిటు గా. 302.50 వ పై.
ఆరాధ్యులు సింగాధరరావు,
మేనేజింగు ట్రస్టీ 19-6-59.

రోజుకొక పార్టీ పెట్టడం అనుచితం

శ్రీ కల్లూరి చంద్రమౌళి విమర్శ

తెనాలి జూన్ 17: "రోజుకొక పార్టీ పెట్టడం మంచిదికాదు. కాంగ్రెసు మహా సంస్థ. వ్యక్తులలో లోపాలుంటే సవరించుకోవచ్చు కాంగ్రెసును పటిష్టం చెయ్యండి." అని తెనాలి తాలూకా మోదుకూరు గ్రామంలో బోర్డు ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేస్తూ మాజీ రెవన్యూ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఈ నెల 15 న అన్నారు. ఈ పాఠశాల భవనానికి శ్రీ కొల్లి వెంకటప్పారెడ్డి రు 5,000, స్థానిక సంచాయితీ బోర్డు రు 5,000, జిల్లా బోర్డు రు 10,000 విరాళంగా ఇచ్చారు. సభకు శ్రీ అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. పౌరుల తరఫున శ్రీ అన్నపరెడ్డి సుబ్బారెడ్డి ఉపాధ్యాయుల తరఫున శ్రీ మోదుకూరు సుబ్బారావు శ్రీ చంద్రమౌళికి సన్మాన పత్రాలు సమర్పించారు. శ్రీ ఛిల్లంశివరామరాజు పద్యాలు చదివారు.

గాంధీజీ సిద్ధాంతాల ప్రకారం పరివిగా త్యాగం చేయవలసినదిగా ప్రజలకు శ్రీ చంద్రమౌళి విజ్ఞప్తిచేశారు సంప్రదాయాలు తగ్గించవుతున్నందుకు విచారం ప్రకటించి గ్రామాలలోని చిన్న చిన్నపనులను ప్రజలే చేసుకోవలన్నారు. ఇంకా ఇట్లా అన్నారు: "దేశంలో రాజకీయ సంక్షోభం బయలుదేరింది. కాంగ్రెసుమహాసంస్థ అన్నింటిలోనూ గొప్పది. వ్యక్తులలో లోపాలుంటే సవరించుకోవచ్చు గోజుకొక కొత్తపార్టీ పెట్టడం మంచిదికాదు. కాలానుగుణంగా విధానాలలోమార్పులు రావచ్చు. పేదరాజకీయరంగం రకరకాలుగా ఉన్నది. కాంగ్రెసు మహా సంస్థను బాగుచేయండి. పడుకకు పడ్డ చిన్న చిన్న చిల్లులను బాగుచేసుకుని నడిపించుకోవాలి గానీ, దానిని అవతల పారేసి కొత్త పడవలో ప్రయాణం సాగించడం అనుచితం."

"ఉపాధ్యాయులు పూర్వం మారిగా గ్రామీణులను అనుసరించాలి. కాంగ్రెసు వృక్షంనుంచి మంచి పండ్లు ఉద్భవించేట్లు చూడండి. వ్యాపార దృష్టి మారాలి. కాంగ్రెసుకు చెడ్డపేరు వాడ్డుగా పనిచెయ్యండి."

శ్రీ కొండా వీరారెడ్డి వందన సమర్పణచేశారు.

ఈ సభ తిరువాతి మోగుకూరు మహిళాసమాజం ఆధ్వర్యంలోని సర్వతోముఖాభ్యుదయ కేంద్రాన్ని శ్రీ చంద్రమౌళి చూచారు. కార్యదర్శి శ్రీమతి కె. పున్నమ్మ సన్మాన పత్రం సమర్పించారు. మహిళా సంఘం కృషిని శ్రీ చంద్రమౌళి ప్రశంసించారు. ఈ సభకు రహదార్లశాఖ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎమ్. పీరరాఘవయ్య కూడా వచ్చారు.
స్వ. వి.

బుచ్చిరెడ్డిపాలెం కళాసమితి

బుచ్చిరెడ్డిపాలెం, జూన్ 15:— నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో "కళాసమితి"కి కేంద్రమంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ఈ నెల 13-వ ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ కిబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షత వహించారు. కళాసమితి ఉపాధ్యక్షుడు శ్రీ సుంకర వెంకయ్య స్వాగతం కావించారు. శ్రీ పలుకూరు వెంచురామరెడ్డి ప్రారంభచేశారు. కళాభ్యున్నతికి యువకులు కృషిచేస్తే కేంద్రంనుంచి సహాయం లభిస్తుందని డాక్టరు గోపాలరెడ్డి అన్నారు. కళాసమితి చరిత్రను విద్వాన్ రామిరెడ్డి నారాయణరెడ్డి వివరించి వందనసమర్పణ చేశారు.

కె. బిట్రగుంట గ్రంథాలయం పాలకవర్గం

కె. బిట్రగుంట, జూన్ 17: నెల్లూరు జిల్లా కె. బిట్రగుంట గ్రంథాలయానికి యీకింది పాలకవర్గం ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ చిమ్మిరి సూర్యద్రి, ఉపాధ్యక్షుడు: శ్రీ పాపిశెట్టి సూర్యనారాయణ, కార్యదర్శి శ్రీ చిమ్మిరి పిచ్చయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ రంగిశెట్టి శ్రీనివాసులు, సభ్యులు: శ్రీయుతులు వలిశెట్టి రామదూతనాథ్, పట్టిగుంట వెంకటసుబ్బయ్య, అన్నంబిలస్వామి, వల్లపు రెడ్డి రామకృష్ణారెడ్డి, గూడల విశ్వనాథచంద్రమౌళి గారలు.

మహబూబ్‌నగరం రెడ్‌క్రాస్ కార్యవర్గం

మహబూబ్‌నగరం, జూన్ 20: పట్టణ రెడ్ క్రాస్ సంఘ సభ్యులు జిల్లా కలెక్టరు శ్రీ బి. వెంకటరత్నం నాయుడు అధ్యక్షతను ఇటీవల సమావేశమై నూతన కార్యవర్గానికి దిగువ సభ్యులను ఎన్నుకున్నారు: అధ్యక్షుడు శ్రీ బి. వెంకటరత్నం నాయుడు; కార్యదర్శి- డా॥ డి. రామనాథ్; సంయుక్త కార్యదర్శి - శ్రీ ఎస్. చంద్రయ్య; కోశాధికారి - శ్రీ యు. వి. శర్మ; మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులు.

ఏజెంటు కావలెను

మా ప్రఖ్యాత అరుకీయ్, కాటన్ కార్పెట్లకు బిడీషీట్లకు కమిషనీ పద్ధతిన అరకు పొందుటకు ఏజెంట్లు కావలెను. షరతులు అనుకూలమైనవి. SEKAR TEXTILES, Bhavani. (S.I.)

వేద విద్యా వ్యాప్తికి శ్రీ సత్రయరాజులు కృషి

పౌరసన్మాన సభలో ప్రముఖుల ప్రశంస

కుంబకోణం, జూన్ 15: శ్రీరామనామ క్షేత్రములో యిటీవల వేదసప్తాహ క్రతువును నిర్వహించి, వేదపండితులకు సన్మాన మొనర్చిన బ్రహ్మశ్రీ అప్పాల సత్రయాజులు గారికి శ్రీయుత్ కాశీ కృష్ణమాచార్యుల వారి అధ్యక్షతన శ్రీరామనామక్షేత్ర, ఆంధ్ర సంఘ; శ్రీరామచంద్రపురి అగ్రహారం సభ్యార్యులు గొప్ప పౌరసన్మానం జరిగింది.

శ్రీ దింగుకూరి ఘనాపాఠిగారి వేదప్రవచనంతో సభా కార్యక్రమం ప్రారంభమయింది. సన్మాన సంఘ కార్యదర్శి శ్రీ పన్నాల లక్ష్మీనారాయణశాస్త్రి స్వాగతమిచ్చారు. శ్రీ మానూరి వెంకటరమణయ్య గారు నిర్వాణబాపలో సన్మాన పత్రమును సమర్పించి వ్యాఖ్యానించారు. ఆంధ్ర పంపత్ కార్యదర్శి శ్రీ జంధ్యాల సీతారామశాస్త్రి సత్రయాజులు గారిని పుష్పమాలాలంకృతులు గావించారు. శ్రీ కర్నూరపు వెంకటనారాయణశ్రీ సత్రయాజులు గారికి పట్టువస్త్రములు బహూకరించారు. శ్రీ రామనామక్షేత్ర కార్యదర్శి శ్రీ రామాంజనేయులు గారు పండితశాలువ సమర్పించారు.

శ్రీ పళ్ళిపూర్ణ ప్రజ్ఞాచార్యులు, శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ, రాగం ఆంజనేయులు గారలు వేదవిద్యావ్యాప్తికై శ్రీ సత్రయాజులు గారు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

సభాధ్యక్షులు శ్రీ కాశీ కృష్ణమాచార్యులు తమ ప్రసంగంలో శ్రీ సత్రయాజులు గారిని అభినందించి శ్రీరామనామక్షేత్రంలో సంస్కృత పాఠశాల, గోశాల, నిత్యపురాణపఠనం జరగవలెనని సూచించారు. శ్రీ సత్రయాజులు ఈ చిరకోరికను సమాధానం చెప్పి తమ కృతజ్ఞత ఇల్లడించి శ్రీరామనవమి సందర్భంలో రామాయణ సప్తాహం కూడా జరపటం తమ సంకల్పమని పల్లడించారు.

అనంతరం శ్రీ క్రోవి సత్యనారాయణశాస్త్రి, చింతలపాటి శ్రీరాములు గారల సంగీతకచ్చేరి జరిగింది. శ్రీ రాజవాల వెంకట్రామయ్యగారు ఫిడేలు శ్రీ మారేమండ వరదాచార్యులు గారు మృదంగం వాయించారు. ఈ సంగీత సభకు సుప్రసిద్ధ వైణికులు శ్రీమాన్ టి. ఎన్. సి. వి. నారాయణాచార్యులవారు అధ్యక్షత వహించారు. శ్రీ పన్నాల లక్ష్మీనారాయణశాస్త్రి గారు వందనములు సమర్పించారు.

తళ్ళపూడి పంచాయతి

కొత్తపేట, జూన్ 20: అమలాపురం తాలూకా తళ్ళపూడి గ్రామ పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు రాచకొండ వెంకన్న, ఉండ్రు స్వామి నాయుడు, పేరిచిత్తుల సత్యం, గోడ సాహెబ్, నీలం వెంకటరత్నం, చేకూరి రామరాజు, కె. సత్యానందం గారలు ఎన్నికైనారు.

కొమరగిరి పంచాయతి

అమలాపురం తాలూకా కొమరగిరి పంచాయతీ సభ్యులుగా శ్రీయుతులు కలిగిండి వెంకటసుబ్బరాజు, యితా వెంకటేశ్వర్లు, తాటిపాక రామస్వామి, పెన్మెత్సా సుబ్బరాజు, పసుపులేటి వెంకటరెడ్డి, పెన్మెత్సా గోపాలరాజు, జంపన భద్రరాజు గారలు ఎన్నికైనారు.

వైరా అభివృద్ధి కేంద్రంలో పంచాయతీల ఎన్నికలు

ఖమ్మంమెట్టు, జూన్ 20: "వైరా అభివృద్ధి కేంద్రం క్రిందగల మొత్తం 36 గ్రామపంచాయతీలకు యెన్నికలు ఈ నెల 14 తో పూర్తి అయినాయి. ఇందులో కాంగ్రెసు 15 పంచాయతీలు, కమ్యూనిస్టు 15 పంచాయతీలు, వశం చేసుకున్నట్లు తెలుస్తున్నది. మరో 5 పంచాయతీలలో ఉభయపక్షాలకూ సరిసమానంగా స్థానాలు రావడంతో లాటరీ ద్వారా అధ్యక్షుడు ఉపాధ్యక్షుల ఎన్నికలు జరపవలసిన స్థితి యేర్పడింది. మిగతా ఒక్క గ్రామం, కలకోట లో 4 స్థానాలు కాంగ్రెసుకూ, ఒక్క స్థానం పి. యస్. పి. కీ ఒక స్థానం డెమాక్రటిక్ పార్టీ అభిమానికీ మరి రెండు స్థానాలు కమ్యూనిస్టుపార్టీకీ లభించాయి. అభివృద్ధికేంద్రం ప్రతిపదికగా యేర్పడనున్న పంచాయతీ సమితి యెవరి ఆధ్వర్యంలో వుండబోయేది సంపూర్ణంగా అదృష్ట బలం మీదనే ఆధారపడివుంది." (స్వ. వి.)

మధిర తాలూకాలో కొన్ని పంచాయతీల అధ్యక్షులు

ఖమ్మంమెట్టు జూన్ 18: మధిర తాలూకాలో ఆయా గ్రామాలకి యీదిగువవారు అధ్యక్షులుగా ఎన్నికైనారు.

సిద్దారం: శ్రీ టి. రఘుపతిరెడ్డి.
సత్తుపల్లి శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి:-శ్రీ భీమిరెడ్డిసుబ్బారెడ్డికి మారు.
శ్రీ డి. సత్యం బియ్యన్న కూడేం:-శ్రీ ఈడా నారాయణకు చెప్పిన గుంట్ల శ్రీ అళ్ళినికోటయ్యకోట్లకూడేం శ్రీ వైరంగారెడ్డి తాళ్ళపేం: శ్రీ ఎస్. రామిరెడ్డి పేగువంచ-శ్రీ అనుమోలు చినభిద్రయ్య చంద్రుగుపట్ల:-శ్రీ వల్లభినేని నాగయ్య కొకర్లపల్లి శ్రీ డి. మాధవయ్య.
మోటుమర్రి:-శ్రీ తాళ్ళూరుకు వక్కయ్య
గరికపాడు: శ్రీ శీలం వెంకటరెడ్డి గొల్లపూడి శ్రీ గోపాలకృష్ణయ్య మొదలి నుడుపు శ్రీ చింతనిప్పు నారాయణ, నూతన కల్లు శ్రీ బాలయ్య (కమ్యూ) వంగవీడు-శ్రీ అయిలూరు బసివిరెడ్డి.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, జూన్ 22: (శ్రీ కొత్తాగారు సీతయ్యగారు ప్రత్యేక ఉపన్యాసకులు, హైదరాబాదు.)

1 వన్నెబియ్యం	కొ. 65/75
2 దొడ్డబియ్యం	58/60
3 అప్పుడ్ బియ్యం	62-8/63
4 19 వంటరు బియ్యం	63-8/63
5 కొట్టెబియ్యం	
11 తెల్లజొన్నలు	45/46
12 దపాతిజొన్నలు	36/37-8
13 పచ్చజొన్నలు	
14 పసుపు	88/89
15 కందులు	63-8/68
16 ఎర్రకందులు చిన్నవి	56/58
17 పెసలు	57/69
18 మినుములు	55-8/58
20 శనగలు	46-8/47
21 ఉలవలు	
22 బొబ్బర్లు	55/70
23 మిర్చి	200/263
24 చింతపండు	145/162
25 ఉల్లిగడ్డ	15/20
26 గోధుమలు	80/81
29 కుసుమలు	58/59
30 నువ్వులు	100/115
31 ఇలాతిపలుకు చిన్నది	68-8/69
32 ఇలాతిపలుకు పెద్దది	101/102
33 ఆముదాలు	65/66
34 పత్తిగింజలు	41/41-8
35 నూనె 12 శేర్లు	18-8/18-11
36 పెద్దకందిపప్పు	90/92
37 చిన్నకందిపప్పు	88
38 పెసరపప్పు	75/77
39 పెసరపప్పు	85/88
40 శెనగపప్పు	56/57
41 పీరశెనగపప్పు	69/75
42 లంకపప్పు	68
43 పనియారాలు	160/172-8
44 ఇలాతికాయ	

హైదరాబాదు వెండి బంగారు మార్కెట్

హైదరాబాదు, జూన్ 22: శ్రీ పసుద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధియూబర్ బజారు, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	11-8-0
2. అశోక చీపురు	119-0-0
3. నవరసు	79-0-0
4. వెండి 100తులాలు	194-0-0
5. చిల్లర తులం	1-15-6

మద్రాసు వెండి బంగారం ధరలు

మద్రాసు, జూన్ 23:

పసరసు (చిల్లరధర)	రూ. 80-0-0
పిట్లా బంగారం తులం	122-0-0
నూనా బంగారం	రూ. 120-0-0
వెండిడిమ్మెలు రెడీ(100తు)	199 8-0
వెండి చిల్లరధర (తులం)	2-0-6

ఆముదం

500 తిరుపత్తూరు	335

చక్కెర
(2 హం)

పారిస్ 'ఎ5'	118/114
కలకత్తా	119.31

వేగుళ్లనగ్గ మానె
(500 పౌనుల బాగుపై 1 కి)
నుదాసు గిడింగిమిల్లు చిల్లరగ

ఎక్స్ పెల్లరీ 3% యస్. యస్. ఎ. గ్రేడ్	రూ. 377

(బాగుపై 1 కి రూ 25 ఎక్స్ పైజు పన్ను అమ్మకొలపన్నుతో సహా)

వేగుళ్లనగ్గపప్పు
(531 పౌనుల బాగుపై 1-కి)
(ఎంపికొలపు పేగుళ్లనగ్గపంట)

సుపీరియల్	రూ. 199
బోల్డు	రూ. 194-145

కొబ్బరినూనె
(37½ పౌనుల డబ్బా 1-కి)

క్విలన్ యం. యస్.	రూ 40.00
ఆర్గోస్	రూ 38.75
రాజా	రూ 38.75

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్క్, జూన్ 19: అక్కడ ఆగు వాయిదా ధరలు ఈ వారం ఇలాఉన్నవి:

ప్రారంభి ధర	32.37
ముగింపు ధర	32.37

ఆంధ్రప్రదేశ్ గ్రామ వైద్య సంఘం

ఎలూరు, జూన్ 18: ఆంధ్రప్రదేశ్ గ్రామ వైద్య సంఘం ప్రథమ సర్వసభ్య సమావేశం శ్రీ ఆమంచి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. శిక్షణ పొందిన గ్రామవైద్యులను "బి" తరగతి వైద్యులనా నియమించే యేర్పాటు చేయవలసినదిగా ఒక తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. జిల్లా కేంద్రాలన్నింటిలోనూ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి అనుభవజ్ఞులచేత గ్రామవైద్యుడు అనవంగా శిక్షణ ఇప్పించవలసినదిగా విజ్ఞప్తిచేశారు. ఈ క్రింద కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు శ్రీ ఆమంచి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు- శ్రీయుతులు సేనాపతి అప్పారావు, రాచకొండ నారాయణమూర్తి, తాడేపల్లి సూర్యనారాయణ, పి. శ్రీరాము చంద్రమూర్తి, షేక్ హుస్సేన్ గారలు. ఇంకా కొంతమందిని చేర్చుకుంటారు. శ్రీ పెన్మెత్సా జగన్నాథం వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

టెండరు నోటీసు

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

బెజవాడయందలి శాకాహార, పలహార భోజనశాలను శుభ్రము జేయుటకు కంట్రాక్టు

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3, వారిచే బెజవాడ యందలి శాకాహార, పలహారభోజన శాలను శుభ్రము చేయుపనిని కంట్రాక్టుకు తీసికొనవారినుండి సీలు పెట్టిన టెండర్లు 14-7-59 తేదీన సాయంత్రం 3 గంటల వరకు దాఖలు చేసికొనబడును. టెండరు కాలపరిమితి 1-8-59 తేదీ నుండి 3 యేండ్లు.
నిర్ణయించినఫారములో పై టెండర్లు దాఖలు చేసికొనవలెను, సదరు ఫారములు యీ క్రింది సంతకముదారునుండి పొందవచ్చును. ఒక్కొక్క టెండరు ఫారము ఖరీదు రు. 5/- (అయిదురూపాయిలు మాత్రం). ఈ మొత్తంను ఈ రైల్వే చీఫ్ క్యాషియర్, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి వ్యయముగానైనా, మనియార్డరుద్వారాగానైనా సదరు సొమ్ము చెల్లించుటకు గల కారణం తెలుపుమా చెల్లించవలెను. టెండరు ఫారములు యితరులకు మార్చకూడదు. దీని ఖరీదు తిరుగు జమరాదు. టెండరు పంపువారు సీలు వేసి, కవరుమీద "బెజవాడ స్టేషన్ .....నిద్ద గల శాకాహార, ఫలహార భోజనశాలను పరిశుభ్రము చేయుటకు కంట్రాక్టు" అని వ్రాసి 14-7-59 తేదీన మ॥ 3 గంటల లోగా చేరునట్లు పంపవలెను.
టెండర్లలో తెలుపే రేట్లు నెలవారీగా వుండవలెను. 6-7-59 తేదీ తరువాతి టెండరు ఫారములు యివ్వబడవు. 16-7-59 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు తెరువబడును.
రు. 100 (రూపాయలు నూరు మాత్రము) బయానా క్రింద చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారికి 10-7-59 తేదీన మధ్యాహ్నం 3 గంటలలోగా చెల్లించి పొందిన రశీదును టెండరుతో జతపర్చి పంపవలెను. పైన తెలిపిన పద్ధతిలో గాక, బయానా సొమ్ము మరొకవిధంగా చెల్లించినయెడల అంగీకరింపబడదు.
తిక్కువ టెండరును అంగీకరించుటకు రైల్వే పరిపాలనవారు కట్టుబడిరారు. యే కారణముగాని తెలుపకనే యే టెండరునైనను నిరాకరించు అధికారము వారికి కలదు. కావలసిన యితర వివరములు యీ క్రింది సంతకముదారునుండి పొందవచ్చును.
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.
మద్రాసు. 3.

టెండరు నోటీసు
నాగార్జునసాగర్ డాం

నాగార్జునసాగర్ డాం పై పనుచేయుచున్న హాస్టళ్లకు కేటరింగు సర్వీసు చేయుటకు వారినుండి టెండర్లు దాఖలు చేసికొనుటకు నిర్ణయించిన ఆఖరు తేది 29-6-59 వరకు పొడిగింపబడినది. టెండరు ఫారములు 25-6-59 నేటి వరకు తీసికొనవచ్చును.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
ఇన్‌స్పెక్షన్ & కంట్రోల్ డివిజన్ II

శ్రీ సుబ్బారాయ & నారాయణ కళాశాల, నర్సాపురపేట.

కావలెను

ఫిజిక్స్, కెమిస్ట్రీ, జూ ఆలజీలో డిమాన్‌స్ట్రేటర్లు, జూ ఆలజీలో స్పెషల్ డిమాన్‌స్ట్రేటరు, కామర్సులో స్పెషల్ ట్యూటరు, ఇంగ్లీషులో ట్యూటరు, కావలెను. అర్హతలు గల అభ్యర్థులు, వయస్సు, కులము, అర్హతలు తెలుపుతూ, దరఖాస్తుయొక్క కాపీ ఆంధ్రయూనివర్శిటీ రిజిస్ట్రారుకు పంపుతూ, దరఖాస్తులు యీ క్రింది అడ్రసుకు 28 జూన్‌లోగా పంపవలెను.
(సం) నాగసరపు రామారావు,
కరెస్పాండెంటు.

హిందూస్థాన్ షిప్‌యార్డు లి॥
గాంధీనగర్, విశాఖపట్నం 3.

పట్టికి పట్టుకున్న సదరు మెంబర్లు, ఎం. ఇ. ఎస్. వారిచే ఆంగీకరించిపట్టి లోపలుగల ఫారం I కాంటాక్టికి కాండిషన్లు కంట్రాక్టర్లనుండి "కాలనీలోని గోడ్లకు మరామత్తులు చేయుటకు పల్లకప్పు వేయుటకు IV వ స్టేజి రు. 2000 యెస్టిమేటు గల పనులు చేయుటకు" టెండర్లు కోరుచున్నారు. ఎర్నెస్టు సొమ్ము క్రింది రు 2%- చెక్కు లేక స్టేట్ బ్యాంకు చలానా, లేక డ్రాఫ్ట్ ద్వారా చీఫ్ యాడ్మిన్ చీఫ్ అకౌంటెంటు పేరుపైన పంపబలెను. టెండరు ఫారములు, షెడ్యూల్లు పనగయి రాలు సెట్టు 1 కి రు 15/- (సేల్సు టాక్సు అదనం) వంతున ఆఫీసు పనిదినములలో కెళ్లించి సివిల్ ఇంజనీరింగు డిపార్టుమెంటునుండి పొందవలెను. ఈసొమ్ము మాత్రం తిరుగురాదు. ఇంగుకు సంబంధించిన రికార్డులు సివిల్ ఇంజనీరింగు డిపార్టుమెంటునందు ఆఫీసుదినములలో, పని గంటలలో చూచుకొన వచ్చును. టెండరు కవరుపైన "కాలనీలోని గోడ్లకు మరామత్తులు, పల్లకప్పు వేయుట-IV వ స్టేజి పనులకు సీలు వేసిన టెండర్లు" అని వ్రాసి సంపినవి, చీఫ్ ఇంజనీరువారిచే 15-7-1959 మ॥ 3 వరకుదాఖలు చేసికొని అదేదినము హాజరులో నున్న కంట్రాక్టర్ల యెదుట తెరువబడును.

విరేచనము క్రమంగా లేనప్పుడు

లాక్సిల్
వాడండి
చాకలేట్ మాదిరి రక్కగా. రుచిగా ఉండు విరేచనౌషధము
●
బెంగాల్ కెమికల్
కలకత్తా: బొంబై: కాన్పూర్
మద్రాసు స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
M/S. ఆర్. ఎల్. గౌండర్ & కో; 59, బందర్ వీధి, మద్రాసు.
ఆంధ్ర స్టేట్‌కు డిస్ట్రిబ్యూటర్లు: M/S. సత్యనారాయణ ఫార్మసీ, కుమ్మరివీధి, విజయవాడ-1 & విజయనగరం.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

డైరెక్టర్లను, ఆడిటర్లను ఎన్నుకొనుట

1959 జూన్ 27 వ తేదీన జరుపబడనున్న వార్షిక సర్వసభ్య సమావేశములో 1951, స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్స్ అక్టు, సెక్షన్ 10 (డి) అండ్ (ఇ) ప్రకారం యిద్దరు డైరెక్టర్లు యెన్నుకొనబడవలసి యున్నారు.

ఈ క్రింద తెలిపిన ఖాళీలకు ఒక్కొక్కదానికి ఒకే ఒక సర్టిఫికేటు పత్రము దాఖలైనందువలన, క్రింద తెలిపిన అభ్యర్థులు సదరు సమావేశములో ఆ పేర్లకు యెదురుగా నమోదుపర్చిన వాటాదార్ల ప్రతినిధిగా ఎన్నుకొనబడినట్లు భావింపవలసి యున్నది.

1. శ్రీ బిక్కని వెంకటరత్నం, ఎం, ఎల్. సి. రామచంద్రాపురం (తూ. గో. జిల్లా.) } కో ఆపరేటివ్ బ్యాంకులు
2. శ్రీ ప్రసన్నలాల్ పిట్టి, సోమాజిగూడ, హైదరాబాద్. } ఆక్టులోని సెక్షన్ 4, సబ్ సెక్షన్ (3) క్లాస్ (డి) లో తెలిపే పార్టీలు

ఆక్టులోని 37 (i) సెక్షన్ ప్రకారం నియమింపవలసిన ఆడిటరు ఎన్నికకు మెసర్సు నటరాజ అయ్యర్ & కంపెనీ వారినుండి ఒకే ఒక క్రమమైన నామినేషన్ పత్రము వచ్చినందున, మెసర్సు నటరాజ అయ్యర్ & కంపెనీ, చార్టర్డ్ అకౌంటెంట్సు, అబిడ్ రోడ్, హైదరాబాదు, వారు 1959-60 కి పైన తెలిపిన సమావేశములో కార్పొరేషన్ ఆడిటర్లుగా యెన్నుకొనబడినట్లు భావింప వలసి యున్నది.

హైదరాబాద్, 18-6-59. } ఇ. రామచంద్రమ

తాడేపల్లిగూడెం మహిళాసమాజం ద్వితీయవార్షికోత్సవం ఈ నెల 15 న శ్రీమతి పసలపులేశమ్మ అధ్యక్షతన జరిగినది; మిగతావారు సమాజం సభ్యురాండ్రు.

గుత్తి పంచాయతీ

గుత్తి, జూన్ 20: గుత్తి పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ ఎస్. జాఫరీ సాబ్ ఎన్నికైనారు.

గుత్తి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ జాఫర్ సాబ్, అనంతపురం పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ మేడా సుబ్బయ్య, శాసనమండలి సభ్యుడు శ్రీ పరీక్షణుద్దీన్ ఈ నెల 9 న గుత్తిసేవలో మంత్రి శ్రీ సంజీవయ్యను కలుసుకొని గుత్తి మంచినీటిపథకానికి పగిరకాసహాయం పద్ధతిలో రు. 21,500 ఇప్పించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

లక్ష్మీ భవన్ అనెక్సీ

శ్రేష్ఠమైన శాకాహార భోజన.
విశ్రాంతి భవనము
664½, రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్
ఫోన్: 74202.

కావలెను

ఆకర్షణీయమైన నమూనాలతో ఆఫ్ సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు కమీషన్‌పై ఏజెంట్లు కావాలి. 2ఫ. పై. స్టాంపుతోవివరాలకు వ్రాయండి:
Ajanta Art Calendar Mfg. Co., P. B. No 255. Madras-1.

కావలెను

రాయలసీమలోని ఒక వనస్పతి ఫ్యాక్టరీకి వైరింగు, యెలక్ట్రికల్ మోటార్లు మెయింటెనెన్సునందుమంచి అనుభవముగల ఒక యెలక్ట్రిషియన్ కావలెను. పూర్తి వివరము, అర్హతలు, (విద్యా, సాంకేతిక) యోగ్యతా పత్రములకు నకళ్లు, లోగడ గల అనుభవము, కావలసిన కనీస జీతము తెలుపుచూ, బాక్సు నెం. 1849 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 కు దరఖాస్తు చేయవలెను.

శిక్షణ యివ్వబడును

హాస్టల్ (అండ్) రైల్వే; టెలిగ్రాఫీసులలోనను, సిగ్నలింగ్‌నను, అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగనను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, టెలిఫోనుఆపరేటర్లుగనుS. S. L. C. పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులు కావలయును. Prospectus కు 2F N P పంపవలెను. Principal,
Andhra Telegraph & Wireless, Training College
H. O. Pothurivar Thota Guntur-1. | B. O. Nazerpet, Tenali.

కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్సు

పిడిపేట.

ఈక్రిందికోర్సులకువిద్యబోధింపబడును ఫ్రీ యూనివర్శిటీ:
1. లెఖలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ
2. బయాలజీ, ఫిజిక్సు, కెమిస్ట్రీ
3. ఇండియన్ హిస్టరీ, సివిక్సు
4. ఎకనమిక్సు, సివిక్సు
5. ఎకనమిక్సు, ఇండియన్ హిస్టరీ
6. ఎకనమిక్సు, అడ్వాన్సుడ్ లాంగ్వేజ్ - తెలుగు

బి.ఎస్ సి.: యూనుయేండ్ల డిగ్రీకోర్సులు
1. లెఖలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ
2. బయాలజీ, ఫిజిక్సు, కెమిస్ట్రీ

బి. ఏ.: యూనుయేండ్ల డిగ్రీకోర్సు:
1. ఎకనమిక్సు, హిస్టరీ, పొలిటిక్స్.

పక్కనుని హాస్టలులోనివసతి కలదు. అర్హులైన బీద విద్యార్థులకు ఫ్రీషిప్స్, స్కాలర్‌షిప్స్ యివ్వబడును. పూర్తి వివరములకు, దరఖాస్తు ఫారములకు 50 న. పై. స్టాంపు పంపవలెను.

ఎన్. కృష్ణమూర్తి ఎం. ఏ.
ప్రిన్సిపాల్.



ఉత్తమ రకాల సైకిళ్ళు

దారిద్ర్యం, నిరుద్యోగం నిర్మూలనకు పరిశ్రమాభివృద్ధే రక్ష్యం

ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

జబ్బల్‌పూర్, జూన్ 21: దేశాన్ని పారిశ్రామికం చేయడంద్వారా మాత్రమే నిరుద్యోగాన్ని, దారిద్ర్యాన్ని నిర్మూలించి, అభ్యున్నతిని సాధించగలమని ఇక్కడ బహిరంగసభలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తెలిపారు.

దేశంలో పరిశ్రమలను త్వరగా నెలకొల్పవలసిన అవసరాన్ని వివరిస్తూ ప్రధాని ఇలా అన్నారు: "అభివృద్ధిని సాధించడానికి ఇంతకన్నా మార్గం లేదు. పరిశ్రమలవల్ల నిరుద్యోగ సమస్య మరింత ప్రబలం కాగలదనే భావం సరియైనదికాదు. పరిశ్రమలను నెలకొల్పడం వల్లనే నిరుద్యోగసమస్యను నివారించవచ్చు. తృతీయ ప్రణాళికలో పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇస్తాము. అయితే అధికోత్పత్తికూడా ప్రాముఖ్యం ఉంటుంది. మనదేశంలో భారీ, లఘు, కుటీరపరిశ్రమలను నెలకొల్పుకోవలసి ఉంది. పరిశ్రమలతో పాటు అధికోత్పత్తికూడా అభివృద్ధికావాలి. ఒకటి సాధించినతరువాత మరొకటి అనే ప్రశ్నే లేదు. ఈ రెండూ కలిసి కట్టుగా జరిగాలి. అప్పుడే మనం అభివృద్ధిని సాధించ గలుగుతాం.

"ఈ సంవత్సరం ఇదివరలో కన్నా అధిక పంట పండింది. ఈ యేడు దేశంలో 7 కోట్ల 80 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండాయి. క్రిందటి సంవత్సరం 6 కోట్ల 20 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే పండింది. ఒక్క ఏడాదిలో 110 లక్షల టన్నుల పంట అధికం అయింది. ఇది నిజంగా ఎంతో గర్వించవలసిన విషయం. మంచి సాగు పద్ధతులవల్లను, పశుకర వ్యవసాయం వల్లను ఇంకా అధిక పంటను పండించవచ్చు."

ఈమధ్య మధ్యప్రదేశ్‌లో చెలరేగిన మతకలహాలకు సంబంధించి వల్లడిమ్మా రాజకీయాలలో మతాన్ని ప్రవేశపెట్టడంవల్ల దేశం సర్వనాశనం కాగలదని హెచ్చరించారు.

సంప్రదాయాలను మరచిపోరాదు

"ఆర్థిక, సాంఘిక రంగాలకు సంబంధించి మనదేశం గొప్పహోరాటం జరుపుతోంది. రాజకీయ విప్లవంకన్నా ఆర్థిక సాంఘిక విప్లవాలను సాధించడం చాలా కష్టం. మన దారిద్ర్యాన్ని మనం నిర్మూలించవలసి ఉంది. ఇందుకు సానికులవలె మనం సంసిద్ధం కావాలి. పథకం ప్రకారం పాటించే కృషిపైనే మన అభివృద్ధి ఆధారపడి ఉంది. ఈ కృషికి దీక్ష, పట్టుదల, సహనం కావాలి. గతంలో మనం కలుగులమతి విభేదాలకులోనై, ఐకమత్యం లేకుండా వ్యవహరించాం. ఇదే మన లోపం. ఇక యిలాంటి సంకుచిత భావాలకు స్థానంలేదు జాతీయైక్యతతోమనం కలిసికట్టుగా పనిచేయాలి. వేలాది సంవత్సరాలుగా మనకు కొన్ని సంప్రదాయాలు ఉన్నాయి. ఇవి పెళ్లిళ్లు పాడుకుపోయాయి. శాస్త్రీయ, పారిశ్రామిక లక్ష్యాల వైపుకు పురోగమించడంలో మనం యీ సంప్రదాయాలను విస్మరించకూడదు. ఏ జాతి అయినా తన పెళ్లికు గౌరవంయిస్తాయి. అయితే, కేవలం పెళ్లిని చూసుకుంటూ, తిరుశాఖలతోను, ఆకులతోను, పువ్వులతోను సంబంధం పెట్టుకొని జాతి వాతావరణం పోతుంది. అందువల్ల పురాతన సంప్రదాయాలకు, ఆధునాతన శాస్త్రీయ విజ్ఞానానికీ సమన్వయం ఏర్పాటు చేసికోవాలి." అన్నారు శ్రీ నెహ్రూ.

జనాభా సమస్యనుగురించి అధిక శ్రద్ధ తీసికోవాలని ఆయన కోరారు. ప్రస్తుత జనన రేటుప్రకారం, మూడవ ప్రణాళిక ఆఖరువాటికి మనదేశజనాభా సుమారు 48 కోట్లు అవుతుందనీ, ఇందువల్ల అనేక సార్థక, సాంఘికపరమైన సమస్యలు ఉత్పన్నం కాగలవనీ ప్రధాన మంత్రి హెచ్చరించారు. ఈ విషయంలో పద్ధతిని నిరోధించడానికి కుటుంబ నియంత్రణ ముఖ్యమన్నారు.

ఉలిందకొండలో మాధ్యమిక పాఠశాల

నూతన భవనానికి శంకుస్థాపన

కర్నూలు, జూన్ 18: ఉల్లిందకొండ గ్రామంలో మాధ్యమిక పాఠశాల భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ బి. యస్. డిటెగూ నిన్న శంకుస్థాపన చేశారు.

గ్రామస్థులు కష్టములమని గ్రామాభివృద్ధిపట్ల శ్రద్ధవహించి ప్రభుత్వంతో సహకరించాలని, ప్రజాస్వామ్యంలో విశ్వాసం పెంపొందించుకుని ఆర్థికాభివృద్ధికి కృషిచేయాలని శ్రీ డిటెగూ కోరారు. ఉత్పత్తిని పెంచగలిగేవారే నిజమైన దేశభక్తులన్నారు.

తాత్కాలికంగా ఏర్పాటుచేసిన పాఠశాలకు శ్రీ విజయభాస్కరరెడ్డి ప్రారంభం చేశారు. విద్యావ్యాప్తికి ప్రభుత్వంచేస్తున్న కృషిని వివరించారు. పిల్లల్ని శ్రద్ధగా పాఠశాలకు పంపాలని పెద్దలను కోరారు.

పాఠశాల భవనానికి గ్రామస్థులు రు14400 ఇచ్చారని, ఇంగులో రు8500 కి. శే. శ్రీ ఎ. చిన్నపుల్లయ్య పాత్రకార్థం వారి కుమారులు ఇచ్చివున్నారని శ్రీ శ్రీరాములు తెలిపారు. శ్రీ సుబ్రహ్మణ్యం వందనమర్పించారు.

నిడుబ్రోలు కళాశాల పైఅంతస్తు నిర్మాణం

విద్యాశాఖ డైరెక్టరు శంకుస్థాపన

నిడుబ్రోలు, జూన్ 16: పి. బి. యస్. కళాశాల అదనపు కట్టడాలకు విద్యాశాఖ డైరెక్టరు శ్రీ యస్. రాంలాల్, నేడు శంకుస్థాపన చేశారు. భవనం పైఅంతస్తును ఇక నిర్మిస్తారు. ఇందులో బి. యస్ సి. (బాటనీ, జూఆలజీ) తరగతులు నిర్వహిస్తారు. ఈ కట్టడాలకు రు78 వేలు ఖర్చవుతుంది.

శ్రీ రాంలాల్ ప్రసంగిస్తూ కళాశాల వసతులను తమ ఆకాంక్ష తెలిపారు. కళాశాల పరిసర వాతావరణం విద్యార్థుల మనోవికాసానికి దోహదమిస్తుందని ఆశించారు. వ్యవస్థాపకులు శ్రీ బుచ్చినాయుడును ప్రశంసించారు.

రాజంపేట పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక

రాజంపేట, జూన్ 20: ఇటీవల పంచాయతీ అధ్యక్ష పదవికి జరిగిన వోటింగులో కాంగ్రెసువాది శ్రీ వి. ఆర్. సత్యనారాయణ రెండువోట్ల మెజారిటితో ఎన్నికయ్యారు. వీరికి 7 వోట్లు, ప్రత్యర్థి కమ్యూనిస్టుఅయిన శ్రీ బి. కృష్ణమూర్తికి 5 వోట్లు వచ్చాయి.

ఎన్నిక అనంతరం పూలగింపు జరిగింది. శ్రీ సత్యనారాయణ గ్రామంలో బాలురు, బాలికల ఉన్నతపాఠశాలలు ఏర్పాటుకావడానికి కృషిచేసిన ప్రముఖులలో ఒకరు.

క్రీడారంగం

దక్షిణాఫ్రికా ఆటగాడు హెక్లర్‌పై రామనాథన్ కృష్ణన్ విజయం

వింబుల్‌డన్ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు

వింబుల్‌డన్, జూన్ 22: వింబుల్‌డన్ లాన్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్ సింగిల్సు ఆటలో మొదటిరౌండులో రామనాథన్ కృష్ణన్ నేడు దక్షిణాఫ్రికా ఆటగాడు టి. డబ్ల్యు. హెక్లర్‌ను 6-3, 6-1, 6-0 స్కోరుతో ఓడించారు.

ఇదేపోటీలో యింకోఆటలో భారతదేశం ఆటగాడు ప్రేంజిత్ లాల్‌ను ఆస్ట్రేలియా ఆటగాడు అర్ యన్. హులే ఓడించాడు.

భారతదేశం ఆటగాళ్ళలో ఇంకొకరైన ముఖర్జీని హాలెండ్ ఆటగాడు వ్లాడిస్లావ్ స్కోర్కనిచేతి 6-3, 7 9, 6-4, 7-5 స్కోరుతో ఓడించాడు.

రామనాథన్ కృష్ణన్‌తో ఆడిన హెక్లర్ మంచిఆటగాడు. ఆట ప్రారంభమైన 50 నిముషాలలోపలే కృష్ణన్ యీతనిని పీనుమ అనుచిచేశాడు.

నైబీకీ భారత హాకీజట్టు ప్రయాణం

బొంబాయి, జూన్ 22: తూర్పు ఆఫ్రికాలో ఆరువారాలపాటు పర్యటించే నిమిత్తం భారతహాకీ ఫెడరేషన్ జట్టు నేడు నైరోబీకి బయలుదేరి వెళ్ళారు.

జూన్ 25 న విక్టోరియా నైరోబీ ఆడే ఆటలో వీరి క్రీడాపర్యటన ప్రారంభం అవుతుంది. పర్యటన అంతింటో ఆగస్టు 4 న తిరిగి నైరోబీలో యింకో ఆట ఆడుతారు. ఆగస్టు 5 కు కరాచీ యిక్కడికి తిరిగివస్తారు.

రోటరీ క్లబ్‌చే పాఠశాల నిర్వహణ

విశాఖపట్టణంలో యువకుల ప్రోత్సాహానికి కృషి

విశాఖపట్టణం, జూన్ 19: యువకులను ప్రోత్సహించి అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో మార్కెటు వార్డులోని పురపాలక ప్రాథమిక పాఠశాలను విశాఖపట్టణం రోటరీక్లబ్ నిన్న "దత్తిస్వీకారం" చేసింది. పశ్చిమ జిల్లాకలెక్టరు శ్రీ వి. జె. నాయుడు అధ్యక్షతి వహించారు.

మొదటి వాయిదాగా రు 600 విలువగల బహుమతులను పాఠశాలకు రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎ. సూర్యనారాయణ అందజేశారు. పురపాలక సంఘం తరపున ప్రత్యేకోద్యోగి శ్రీ వై. గురురెడ్డి బహుమతులను స్వీకరించారు. శ్రీ పాండ్రంగి నరసింగరావు వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

కలువపాముల పాఠశాల భవనం

ప్రణాళికాధికారిచే ప్రారంభోత్సవం

మానుమాన్‌జంక్షన్, జూన్ 18: పిరపల్లిబ్లాకుకు చెందిన కలువపాముల గ్రామంలో బ్లాకు అభివృద్ధి నిర్మించిన బోర్డు ప్రాథమిక పాఠశాల భవనమునకు, ఆ పాఠశాలా వరణలో ఏర్పాటు చేసిన పిల్లల పార్కు, ఆటపరికరములకు జిల్లా ప్రణాళికాధికారి శ్రీ బి. రామలింగస్వామి ఆదివారం మొదటి వారంలో ప్రారంభోత్సవం చేశారు. శాసనసభ్యులు శ్రీ వల్లంకి విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ రామలింగస్వామి మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలు ఉత్సాహంతో వారి గ్రామాని కవసరమయిన పనులన్నీ చేసుకోవాలని, తద్వారానే దేశాభ్యుదయ కార్యక్రమాలు సఫలీకృతమౌతాయని అన్నారు. శ్రీ జె. యస్. రాజేంద్రరావు మాట్లాడుతూ, ఆ గ్రామంలో ఇంతవరకు జరిగిన పనులను వివరించారు. గ్రామాభ్యుదయ కార్యక్రమాలన్నిటిలోను గ్రామస్థుల సహకారాన్నర్థించారు. శ్రీ వల్లంకి బ్రహ్మయ్య వందనసమర్పణచేస్తూ బి. డి. ; వారి సిబ్బంది, కృషికి కృతజ్ఞతలు తెలిపారు. బాలలు వినోద కార్యక్రమములు ప్రదర్శించారు. పాఠశాల భవనము రు 9,400 తో నిర్మించబడింది. బ్లాకు రు 3,000, జిల్లాబోర్డు రు 2,000, పంచాయతీ రు 2,000 ఇవ్వగా ప్రజలు తమ శ్రమ సంపత్తిదానాలతో భవన నిర్మాణంచేశారు. ఇదిగాక గ్రామస్థులు ఉత్సాహంతో తమ బండ్లను కట్టి ఘనంగా రు 1000 విలువచేసే కేరువతోలారు. పాఠశాలకు కావలసిన బోర్డు పరికరములు, ఆ నా మగ్రి బ్లాకు, పంచాయతీల సహకారంతో సేకరించారు.

ఆదోని ఫుట్‌బాల్

ఆంధ్రా పోలీస్ ఓటమి

ఆదోని, జూన్ 22: ఆదోని మునిసిపల్ గ్రౌండ్సులో ఆంధ్ర XI ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టుకు మధ్య జరిగిన ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ జట్టు 4-6 గోలుతో ఓడిపోయింది.

ఘోషామహల్ స్టేడియం పెవిలియన్ నిధికోసం యీ పోటీ ఏర్పాటైంది.

ఆంధ్రజట్టులో త్యాగరాజు, రంగరాజు, పేరినాయుడు, జాకబ్‌లు బాగా ఆడారు. త్యాగరాజు 3 గోలులు, రంగరాజు 1 గోలు, పెరినాయుడు 1, జాకబ్ 1, గోలులు కొట్టారు. పోలీస్ జట్టులో మోహన్ 2 గోలులు సాధించాడు. సూరై, జబ్బార్‌లు చెరి ఒకగోలు కొట్టారు.

ఆట ప్రారంభం అయ్యేముందు ఆంధ్రా ఫుట్‌బాల్ అసోసియేషన్ గౌరవకార్యదర్శి శ్రీ యస్. భాస్కరరావు, ఆటగాళ్లను కర్నూలుజిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం. ఇ. రెడ్డికి పరిచయంచేశారు.

ఆటను చూడటానికి చాలామంది జనం వచ్చారు. (స్వ. వి.)

శ్రీ అలపాటి సుబ్బారాయుడు శ్రేష్ఠి

పొన్నూరు పంచాయతీ సన్మానం

పొన్నూరు, జూన్ 19: పొన్నూరులో ప్రభుత్వం కిందటి సంవత్సరం యేర్పాటుచేసిన ప్రభుత్వ బాలికల మాధ్యమిక పాఠశాల భవనాల నిర్మాణానికి 5 ఎకరాల భూమి ఉచితంగా ఇచ్చిన శ్రీ అలపాటి సుబ్బారాయుడు శ్రేష్ఠికి పంచాయతీ బోర్డు అధ్యక్షుల సన్మానం జరిగింది. గుంటూరుప్రాంత బాలికల పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెస్ శ్రీమతి ఎస్. సోమిరెడ్డి అధ్యక్షతి వహించారు. శ్రీ సుబ్బారాయుడు శ్రేష్ఠి దాతృత్వాన్ని పంచాయతీ అధ్యక్షుడు శ్రీ అగిరిపురపు శేషగిరిరావు ప్రశంసించారు. పాఠశాలకు "శ్రీ అలపాటి సుబ్బారాయుడు ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల" అని శాసనసభ్యుడు శ్రీ అలపాటి వెంకట్రామయ్య పేరు పెట్టారు.

ఈ పాఠశాల భవనం నిర్మాణానికి ప్రభుత్వం రు 1 లక్ష మంజూరు చేసింది. స్థలసేకరణ తత్తిరువులు రాగానే భవన నిర్మాణం ప్రారంభమవుతుంది. శాసన సభ్యులు శ్రీయుతులు ప్రకాశం పోలయ్య, సుంకెల వెంకట్రాజు గారలు కూడా ప్రసంగించారు. (స్వ. వి.)

తారపాలిస్సు
గ్యారంటు రకము అన్ని సైజుల లోన సప్లయి చేయుగాము.
పిన్నుపోతుల సూర్యనారాయణరావు
సామర్లకోట.



సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, 86, సైనప్పనాయకన్ వీధి, మద్రాసు-3.

మీరు చేయించిన వైద్యము కాదిది. ఉత్తమ సిద్ధౌషధ చికిత్స.
మేహము, ఉబ్బసము, కడుపునొప్పులకు ఆస్పత్రి.
పాత ఉబ్బసము, దగ్గు, దడ; కడుపులో పుండ్లంతో సహా నొప్పుల, పరిణామ శూల, 4 వారములలో; మధుమేహం, అతిమూత్రి, జీర్ణ, సుఖ, మేహవ్యాధులు, వాటి సర్వవికారములు, అతిసారము, తిప్పక నయమైనవర్జబడును. డా॥ పి. భీమారావు సంప్రదించండి. ప్రతినెల 1 నుండి 14 వరకు హెచ్ 2, 4-5-55 కాప్రత్ గంజినకు ఎదురుగా - హైదరాబాద్. 15 నుండి 30 తేదీ వరకు బ్రాంచి: ఉడిపి శ్రీకృష్ణభవన్, సీవన్‌రోడు, గుంటూరు.



మీకున్నూ

సినిమా తారవంటి ప్రకాశమాన చర్మసౌందర్యము

వైజయంతిమాల ఇలా చెప్పుచున్నది:
"నా చర్మము లక్స్ టాయ్‌లెట్ సబ్బు వల్ల సుకుమారముగాను నునుపుగాను వుంటున్నది. దాని మీగడవంటి సురగ నా చర్మమునకు మంచిది మరియు దాని పరిమళము రోజల్లా నన్ను హాయిగా మంచుచున్నది."
మీరున్నూ వైజయంతిమాలకున్నట్టి మనోహరమైన చర్మ సౌందర్యమును పొంద వచ్చును. మీకు ప్రతి దినమూ సౌందర్యము నిచ్చే సబ్బుగా లక్స్‌ను వాడండి. జ్ఞాపకముంచుకోండి, లక్స్‌తో స్నానము ఎంతో ఆనందదాయకము:

శుద్ధమైన, తెల్లని.
లక్స్
టాయ్‌లెట్ సబ్బు
సినిమా తారలకు సౌందర్యమునిచ్చేసబ్బు

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి
LTS. 9-X52 TL

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press (& 7 Thambu Chetty St, Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.

ఆకాశవాణి

గురువారం, జూన్ 25

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతి 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7. జ. వా; 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8. అం. వా; 8-15 హిం. వా; 8-30 హిందూస్థానీ సంగీతపాఠం 8-45 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ) 1. కార్మికుల కార్యక్రమము 1-30 అఖిలభారత నాటక కార్యక్రమమునకు ఉపోద్ఘాతము 1-40 వరాలు సంగీతం 1-50 తె. వా; 2. శాస్త్రీయ సంగీతం 2-10 ఉ. వా; 2-20 బి వలె 2-30 వాతావరణసూచన,

సా॥ 6. స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నుంచి కార్యక్రమము 7. తె. వా; 7-15 ఉర్దూలో కార్యక్రమము 7-30 అభివృద్ధి సమితి: నర్సు 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-40 సుగమ సంగీత 9. అం. వా; 9-15 ఉ. వా; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము (మద్రాసునుండి రిలే) 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 (ఎ) వలె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎమ్. ఎస్. మహాదేవన్: ముత్తయ్యభాగవతర్ కీర్తనలు 1 (ఎ) వలె 2-10 వేణువు 2-30 వాతావరణసూచన,

(60.14 మీటర్లు)

సా॥ 6 (ఎ) వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (ఎ) వలె 9-15 జి. ఇందిరా వాయుడు: లలిత సంగీతం 9-30 (ఎ) వలె 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతి 6-35 వాద్యసంగీతం 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 విజయమానూరు రంగయ్య: వాద్యస్వరం 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా.

మ॥ 12-30 సంగీత రూపకములు నుండి పాటలు 1 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 అఖిలభారత నాటక కార్యక్రమమునకు ఉపోద్ఘాతము 1-40 గాత్ర సంగీతం 1-50 తె. వా. 2 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామ॥ కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామ॥ కార్య॥ 7-30 చర్చ (హైదరాబాద్ నుండి రిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే) 8-30 రేడియో వార్తావాహిని 8-40 విజయమానూరు రంగయ్య: వాద్యస్వరం 9 అం. వా. 9-15 పంచవర్ష ప్రణాళిక పాటలు 9-30 అఖిల భారతి నాటక కార్యక్రమము (మద్రాసునుండి రిలే) 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళ గానం 7 తుదిప్పాడలే గళ 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తె. వా. 7-30 లలితా సుబ్రహ్మణ్యం కీ మధుర గీతం.

మ॥ 1 మహిళామండలి 1-30 గానసుంధరి 1-40 హిం. వా. 1-50 సంగీత మాల 2 తె. వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 ఎమ్. వి. నటరాజసుందరం: వాద్యస్వరం 6-05 ప్రాంతీయ వా. (తెలుగు) 6-15 గ్రామస్థులకు (తమిళం) 7-15 తె. వా. 7-30 ప్రసంగం (తమిళము) 7-45 వాద్యసంగీతం 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-40 వాద్యసంగీతం 8-45 సంగీతమాల 9 ఎన్. కల్పకం: వయోలిన్ 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము (తమిళము) 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్-బి

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6.55 (ఎ) వలె 7 తె॥ వా॥ 7-15 సంగీతమాల 7-30 (ఎ) వలె 8 అం॥ వా.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 1 కడలంబం 1 30 అం॥ వా॥ 1-40 గాత్రసంగీతం 1-50 తె॥ వా॥ 2 మధురగీతం.

సా॥ 6-30 పాశ్చాత్య సంగీతము 5-50 స్థానిక ప్రకటనలు 6 అం॥ వా॥ 6 05 (ఎ) వలె 6-15 తె. వి. రత్నం 7 తె॥ వా॥ 7-15 వీణ 7-45 (ఎ) వలె 8-30 శ్రోతలుకోరిన పాటలు 9 అం॥ వా॥ 9-15 క్రీడాసమీక్ష 9-25 వాద్యసంగీతం 9-30 అఖిలభారత నాటక కార్యక్రమము (తెలుగు) 10-30 ప్రసార సమాప్తి.